సంపుటం 12 సంచిక 40

రిజిష్టర్ నం H. 45 స్థాపితం 1925

గోలకొండ పత్రిక

11-2-1959 హైదరాబాద్ బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

భూసంస్కరణలపై ప్రజాభిప్రాయ పరిశీలన

సంయుక్త సెలెక్టుకమిటీ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 భూమికమతాల గరిష్ఠ పరిమితి బిల్లును పరిశీలిస్తున్న రాష్ట్రశాసనసభల సంయుక్త సెలెక్టు కమిటీ మార్చి 1లోగా చేసే అభిప్రాయాలను, మెమోరాండాలను కూడా పరిశీలించడానికి నిశ్చయించినట్లు సమాచారశాఖ డైరెక్టరు నేడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ నిర్ణయం జనవరి 24వనే సెలెక్టుకమిటీ తీసుకొన్నదట వ్యక్తిగతంగా గాని మెమోరాండాల రూపంగాని అభిప్రాయాలను సెలెక్టుకమిటికి తెలుపదలిచినవారు, సంస్థలు రాష్ట్రశాసనసభ కార్యదర్శిని మార్చి ఒకటిలోగా కలుపవలె

FENNER INDIA BELTING
PYRAMID
Author sed Stockists
CHANDULAL T. PARIKH (P.) LTD.
NIZAMABAD • SECUNDERABAD • WARANGAL
Tele 113 6388 106

సహకార సేద్యాన్ని గూర్చి భయపెట్టేవారు మోసకారులన్న మాట

భారత దేశంపట్ల అమెరికా శ్రద్ధ

పెరుగుతున్నదనీ, యిక్కడ గొప్ప ప్రయోగం జరుగుతున్నదనీ రాయబారి బంకర్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10

భారతదేశంలోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ గత రాత్రి ఆయన గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి యిచ్చిన విందులో మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశంలో జరిగిన్న ప్రత్యేకమైన గొప్ప ప్రయోగం జరుగుతున్నదన్నారు "ఈ గొప్ప ప్రయోగంలో భాగస్వాములుగా మనం పని చేస్తున్నాం మనం కలసి చేస్తే యీ పని కొనసాగుతుంది" అని కూడ ఆయన అన్నారు-

తన దేశం భారత దేశానికి యిచ్చే సహాయం యిక్కడి పంచవర్ష ప్రణాళికల్ని జయప్రదంగా అమలు జరపడానికి తోడ్పడగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. భారతదేశ అభివృద్ధి విషయమై అమెరికా ఎక్కువ శ్రద్ధను గైకొంటున్నదనీ, భారత దేశానికి వచ్చిన మొత్తం విదేశీ సహాయంలో మూడోవంతుకు పైగా అమెరికా దేశం నుండి రావడాన్ని బట్టే యీ విషయం బుజువవుతున్నదని ఆయనన్నారు

ప్రపంచంలో శాంతి ఉన్నప్పుడే పంతృప్తికరమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమనే భావం తన దేశంలో సర్వత్రా వ్యాపించి ఉన్నదని ఆయనన్నారు- ఉద్రిక్తతను తొలగించి ప్రపంచ శాంతికి దోహదంచేసే అన్ని విధాల చర్యల్ని గైకొనాలన్నదే అమెరికా ప్రభుత్వ లక్ష్యమని ఆయనన్నారు

ఆయా దేశాలలో ప్రజల జీవన స్థాయిని పెంపొందించడం ద్వారానే శాంతి పరిపోషణ సాధ్యమౌతుందని భావించి తన దేశం యితర దేశాలకు ఆర్థిక సహాయం చేస్తున్నదని ఆయనన్నారు.

ఇండో - అమెరికా సంబంధాలు చాల సుహృద్భావం, పరస్పర గౌరవంతోకూడి ఉన్నవని వాణిజ్యమండలి అధ్యక్షుడుచేసిన సూచనకు బంకర్ అభినందించారు. ఈ ఉభయ దేశాలూ అన్ని అంశాలపై ఏకీభావానికి రాకపోవచ్చు అది ప్రజాస్వామ్యంలో ఉండేదే. మిత్రులు ఒకరితో ఒకరు ఏకీభవించకపోవచ్చు అయినా మిత్రులుగా ఉండవచ్చు, ఏకలక్ష్యాలను కలిగి ఉండవచ్చు

తాను రాష్ట్రముఖ్యమంత్రి తదితర మంత్రులతో రాష్ట్రంలోని ఇరిగేషన్, పవర్ అభివృద్ధి పథకాలను గురించి మాట్లాడానని ఆయనన్నారు

రెండో అమెరికా వ్యాపార మిషన్ త్వరలో భారతదేశానికి వస్తుందనీ, వచ్చేనెలలో కలకత్తాలో ఒక ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుందనీ ఆయనన్నారు- పెద్ద పరిశ్రమలనేగాక చిన్న పరిశ్రమల్ని, మధ్యరకం పరిశ్రమల్ని కూడ అభివృద్ధి పరచాలని ఆయనన్నారు-

అంతకుముందు బంకర్ దంపతుల్ని ఆహ్వానిస్తూ వాణిజ్య మండలి అధ్యక్షుడు రెండో అమెరికా వ్యాపార మిషన్ ఆంధ్రప్రదేశ్ మున్నగు దక్షిణ దేశాలలోకూడ పర్యటించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు-

లారీ ప్రమాదాలలో యిద్దరి దుర్మరణం

హైద్రాబాద్, ఫిబ్రవరి 10

జహీరాబాద్‌కు సమీపంలో అతివారంనాడు రెండు లారీ ప్రమాదాలలో యిద్దరు మోటార్ క్లీనర్లు చనిపోయారు డ్రైవర్లు యిద్దరూ తీవ్రంగాయపడినారు

అందోళలారీ ప్రతి టేల్సును, రెండవది కల్లును తీసుకొనిపోతుండగా యీ ప్రమాదాలు జరిగినవి

....—

వాల్మీకి రామాయణం పయి ఫిబ్రవరి 12 నుండి 40 రోజుల పాటు ఫిల్ హార్మోనీలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో ఉపన్యాసాలిస్తారు ఫిబ్రవరి12 వ తేదీ ఉదయం 9 గంటలకు దేవాదాయ శాఖ కన్వీనర్ శ్రీ పైడి శిత్మయ్య యీ ఉపన్యాసకార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తారు.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి- సంజీవయ్య 14 వ తేదీ శనివారం ఉదయం రైలులో కర్నూలు బయలుదేరి వెళ్ళి 15 వ తేదీ రాత్రి హైద్రాబాద్‌కు తిరిగివస్తారు.

15వతేదీనగన్నవరంలో ప్రజాపార్టీ మహాసభ

కన్వీనర్లు డా॥శతపతి శాస్త్రి గార్ల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్ర 10

ఇక్కడకు 12 మైళ్ళ దూరములోగల గన్నవరంలో ఫిబ్రవరి 15 వ తేదీ ఉదయం 9 గంటలనుండి జరిగే ఆంధ్ర ప్రదేశ్ ప్రజాపార్టీ మహాసభలో పార్టీ సభ్యులు, సానుభూతి పరులు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా కన్వీనర్లు డా॥ ప్రకాశచంద్ర శతపతి ,శ్రీ నండూరి వెంకటసీతాపతి గార్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

గత 5 వ తేదీన విజయవాడలో పార్టీ కార్యవర్గం సమావేశమై ఐక్య కాంగ్రెసు శాసనసభా పార్టీ మండి విడిపోయి పార్టీ సభ్యులు ప్రతిపక్షంగా వ్యవహరించాలని నిర్ణయించినది 15వ తేదీన జరిగే మహాసభ యీ నిర్ణయాన్ని ధృవపరచవలసి ఉన్నది- ఇట్టి ముఖ్యనిర్ణయం గైకొనబడే యీ మహాసభలో పార్టీ అభిమానులంతా తప్పక పాల్గొనాలని కన్వీనర్లు కోరుతున్నారు, మహాసభకు పార్టీ అధ్యక్షుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి (ఎం-ఎల్-సి-) అధ్యక్షత వహిస్తారు

...—

తంతి తపాలాశాఖ పనివారల సంఘాల సంయుక్త సమావేశం'డి-డే' సందర్భంగా నేటిరాత్రి 7 గంటలకు అబిడ్స్‌వద్దగల కేంద్ర రిక్రియేషన్ క్లబ్ వద్ద శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతలో జరుగుతుంది.

సహకార సేద్యంవల్ల 50 శాతం ఫలసాయం పెంపుదల

విదర్భలో 12 రైతు కుటుంబాలవారి అనుభవం

వాగపూర్, ఫిబ్ర 10

విదర్భప్రాంతంలోఅకోలా జిల్లాకు చెందిన కెలివేలి గ్రామంలోని 12 రైతు కుటుంబాలవారు గత సంవత్సరం ఫిబ్రవరి 2 వ తేదీన సహకార వ్యవసాయానికి పూనుకొని ఒక్క ఏడాదిలో ఫలసాయాన్ని 50 శాతం పెంచగలిగారు.

విడి విడిగా సాగుచేస్తే 6 వేల విలువగల ఫలసాయం లభించేది, ఇప్పుడు సహకార వ్యవసాయంవల్ల 9 వేల విలువగల ఉత్పత్తి లభించింది

కనీసం ఐదేళ్ళ పాటైనా అవిభక్త కుటుంబంనుండి విడిపోరాదనీ, తన భూమినిగాని వళువుల్నిగాని అమ్మరాదనీ, జాయింట్ ఉస్టేట్ పై తప్ప ఇతర్రుణాల సేద్యానికిపూను కోరాదనీ యీ కుటుంబాలవారు ఒక నిబంధనావళిని అనుసరించారు

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

దేశ సర్వతోముఖాభివృద్ధికి సహకారసేద్యం, కమతాల పరిమితి అవసరమని వివరణ

బావులీ, (యు-పి), ఫిబ్ర 10

దేశంలో అధికాహారోత్పత్తిని సాధించి సర్వతోముఖాభ్యున్నతిని అందుకోవాలంటే సహకారసేద్యం, భూకమతాల గరిష్ఠ ప్రమాణ నిర్ణయం ముఖ్యాంశాలని నేడిక్కడ (మీరట్ జిల్లా బావులీ గ్రామం) బ్రహ్మాండమయిన బహిరంగసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటిస్తూ ఇతర దేశాల్లో సత్ఫలితాలకు దారితీసిన సహకార సేద్యవిధానం మన దేశంలో మరో తీరుగా ఉంటుందని ఎందుకనుకోవాలో అర్థంకావడం లేదన్నారు

శాస్త్రీయ పరిశోధనవల్ల రైతాంగానికి అధికోత్పత్తికి అవకాశమిచ్చే అనేక కొత్త పనిముట్లు దేశూరాయి- మన దేశంలోని సన్నకారు రైతులు యీపనిముట్లను యంత్రాలను వాడి అభివృద్ధి సాధించాలంటే సహకార సేద్యమే శరణ్యమని శ్రీ నెహ్రూ అన్నారు

ఎంతబలవంతుడైనాసమర్థుడైనఒక్క సైనికుడుసమీచేయజాలనట్లే ఒక్క రైతు విడివిడిగా తాను సాధించదలిచిన ఫలితాన్ని సాధించజాలక పోవచ్చు- కాగా సహకారసేద్యం ఒక సైనిక స్ఫూర్తివంటిదని నెహ్రూ తెలిపారు-

సహకార సేద్యంవల్లభూమి స్వాధీనం నుండి తప్పిపోరు- సహకార సేద్యంద్వారా ఉన్న భూమి శాశ్వతం చేసుకోబడుతుందని చెప్పేవారు మిమ్మల్ని మోసగిస్తున్నారని గ్రహించండి అని నెహ్రూ హెచ్చరించారు- సహకార సేద్యమంటే అధికోత్పత్తికి చేతులు కలపడం మాత్రమేనని నెహ్రూ వివరించారు

అయినా ప్రజలు ఇష్టపడితే నే తప్ప బలవంతాన సహకార సేద్యాన్ని ప్రభుత్వం అమలుపరచబోదని కూడా నెహ్రూఅన్నారు. ఈ కొత్త పద్ధతిని అవగాహన చేసుకోడానికి రెండుమూడేండ్లు వ్యవధి ఇస్తామనీ యీలోగా నమూనా సహకార సేద్య సంఘాలు ఏర్పడే వాటి నిర్మాణకుగలఅధికార నిబంధనలు కొంతసడలింప బడాలని నెహ్రూ సూచించారు-

విస్తృతంగా భూములు గలవారు పెద్ద భూస్వాములు కొద్దిమందే ఉన్నప్పటికి కమతాలను పరిమితం చేయకపోతే ఒకవాటికయినా తిరిగి జమీందారీ పద్ధతి పోత్యక్షం కాగల ప్రమాదం ఉందని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు

విదేశాల్లోవలె శాస్త్రీయ విజ్ఞానం ద్వారా సంపత్తిని సృష్టించాలనీ సంపత్తినిపొంది ఉండాలనుకోడం కన్న సృష్టించాలనుకోడం యీనాడు చాల అవశ్యకమైన తత్వమనీ ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

ప్రధానినెహ్రూ1857లోమీరటు పాత్రను గురించి ఉగ్గడించారు.

ఢిల్లీనుండి రాగానే ఆయన శ్రమదానంతో నిర్మింపబడిన మైబుపాడవు పక్కారోడ్డునకు గ్రామ పంచాయత్ ఘర్‌కు ప్రారంభోత్సవం జరిపారు- గత 8 సంవత్సరాలలో బావులీ ప్రజలు వస్తురూపేణా ధనరూపేణా లక్షన్నర విలువగల విరాళాలు అభివృద్ధి పనులకయి సమకూర్చారు

సభలో ప్రవేశపెట్టారు కమిటీలోని ఏడు గురు సభ్యులు నివేదికాంశాలపై ఆక్షేపణ నోట్‌లు ఉంచారు

లైసెన్సుదారు నిర్ణీత వ్యవధిలో కనెక్షన్ల పని పూర్తిచేయించని పక్షములో డిపాజిట్ ధనం కొంతగాని పూర్తిగాగాని ప్రభుత్వం చేజిక్కించుకొనే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వబడింది ప్రతిష్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డునుండి కేంద్ర బోర్డుకు ఒక ప్రతిపాదిని నామినేట్ చేయాలనీ కేంద్రం నామినేట్ చేసేవారి సంఖ్య నాల్గు నుండి ఐదుకు పెంచాలనీ నివేదికలో ఉంది

కార్మికులకు, వినియోగదారులకు ఎలక్ట్రిసిటీ బోర్డులో ప్రాతినిధ్యం చూపాలని కమిటీ సభ్యులు కొందరు తమ ఆక్షేపణ నోట్‌లో తెలియజేశారు- వ్యవసాయానికి చిన్నతరహా పరిశ్రమలకు సప్లయి చేయబడే విద్యుచ్ఛక్తి యూనిట్ రేటు 10 నయాపైసలకు మించరాదనీ యీ రేటువల్ల నష్టం వచ్చేపరిస్థితుల్లో కేంద్రంసబ్సిడీ ఇవ్వాలనీ మరో సభ్యుడు తన ఆక్షేపణలో పేర్కొన్నాడు-

ఉత్తమోత్తమ గ్రామ సేవక్‌కు మోటార్ సైకిల్ బహూకరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

యావద్దేశములోనూ ఉత్తమోత్తమ గ్రామసేవక్‌గా నిర్ణయింపబడిన గారోహిల్స్ జిల్లా రెస్లపారా అభివృద్ధి బ్లాకుకు చెందిన గ్రామసేవక శ్రీ హెచ్. ఎన్. ముఖందాస్‌కు కేంద్ర కమ్యూనిటీఅభివృద్ధిశాఖమంత్రి శ్రీ ఎస్ కె డే యీ వేళ ఒక మోటార్ సైకిల్‌ను బహూకరించారు

ఈ మోటార్ సైకిల్ జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ వెళ్ళినప్పుడు తనకు ఇవ్వబడగా దాని ని ప్రధాని నెహ్రూ యీ గ్రామసేవక్‌కు బహుమతిగాపంపారు

ఆంధ్రప్రదేశ్, యు. పి. కేరళ, బిహార్‌లకు చెందిన మరో నలుగు గ్రామసేవకులకు కూడ శ్రీ డే కన్సాలేషన్ బహుమతులిచ్చారు

డల్లెస్ సెలవువల్ల రష్యాతో చర్చలు ఆలస్యంకాబోవు

వాషింగ్‌టన్, ఫిబ్ర 10

అనారోగ్యకారణం వల్ల డల్లెస్ సెలవుతీసుకున్నందువలనో యటు రష్యాతోమున్ముందుజరుగవలసిన చర్చలుమాత్రంఆలస్యంకావనినేడుఅమెరికాఅధ్యక్షుడుఐసెన్‌హోవర్ ప్రకటించాడు.

నేడు ఐసెన్ హోవర్ విలేఖరుల గోష్ఠి జరుపుతూ తాను రష్యా పర్యటించాలని ఉన్నట్లయితే ఇప్పటికి చేరిన ఆహ్వానం కాక కృశ్చేవ్‌నుండి నిర్దిష్టమైన ఆహ్వానం తిరిగి చేరాలని ప్రస్తావించాడు

బెర్లిన్ సమస్యపై పాశ్చాత్య రాజ్యాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని ఐక్ ప్రకటించాడు విన్న డల్లెస్ ప్రకటించిన దానికన్న తాను యీ విషయంలో చెప్పాల్సింది లేదని కూడా ఆతడన్నాడు విదేశాంగ వ్యవహారాల్లో తాను డల్లెస్ అంతటి సమర్థుని విలువైన వ్యక్తిని చూడలేదంటూ ఆయన హెన్రియా ఆపరేషన్‌కై ఆసుపత్రిలో చేరవలసి రావడం తనకు విచారకరంగా ఉన్నప్పటికి యీవిశ్రాంతిలో ఆతడుమరింత కేంద్రీకరించి ఆలోచించే అవకాశం ఉందికదా అనిసంతసిస్తున్నానన్నారు.

ఈఏడుపుక్కలంగ పంట లభించవచ్చు

లోకసభలో ఆహారమంత్రి జైన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ నేడు లోకసభలో శ్రీమతి ఇలా పాల్ చౌదరి తెచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ రాష్ట్రాలనుండిచేరిన నివేదికల్ని బట్టి రబీపంట బాగా లభించే సూచనలున్నవన్నారు. వచ్చే పంటతో ఆహార పరిస్థితి చాల మెరుగ్గా ఉంటుందన్నారు

ఈ మధ్యకాలంలో లోటుప్రాంతాలలోని పరిస్థితిని తమ వద్ద గల నిల్వలతో ప్రభుత్వం ఎదుర్కోగలదని శ్రీ జైన్ అన్నారు

ఈ సంవత్సరం ప్రకృతి దయచూడటం వలన మంచి భాగ్యం పంట లభించినది బియ్యంధర తగ్గుముఖంపట్టింది 1958 మార్చినుండి గోధుమ ధర కూడ తగ్గుముఖం పట్టిందని ఆయన అన్నారు

.....

తెలుగు దివ్యజ్ఞాన సమాజ ఫెడరేషన్

హైదరాబాద్, ఫిబ్ర 10

ఆంధ్రప్రదేశ్‌లో కృషి చేస్తున్న దివ్యజ్ఞాన సమాజము, ఆంధ్ర సర్కారు రాయలసీమ ఫెడరేషన్లు సంలీనమై తెలుగు దివ్యజ్ఞాన సమాజ ఫెడరేషన్‌గా ఏర్పాటు కావాలని నిశ్చయింపబడింది

అడయార్ అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షుడు శ్రీ ఎన్ శ్రీరాం యీ తెలుగు ఫెడరేషన్‌కు యీ నెల 22 వ ప్రారంభోత్సవం జరుపుతారు వారణాసిలోని దివ్యజ్ఞాన సమాజ భారతీయ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ రోహితే మెహతా ఆ సాయింత్రం సభకు అధ్యక్షత వహిస్తారు

.....

ముషీరాబాద్ ప్రజాసోషలిస్టు పార్టీ కొత్తకార్యవర్గం కార్యదర్శి శ్రీ కె. వి. పండరినాథ్ అధ్యక్షతలోసమావేశమై పశ్యత్వాన్ని ఎక్కువ చేయాలని నిర్ణయించినది.

డా॥ మార్టిన్ లూథర్ కింగ్ భారత పర్యటన

గాంధీ శాంతి సంస్థ ఆహ్వానంపై రాక

న్యూఢిల్లీ ఫిబ్ర 10

గాంధీ శాంతి సంస్థ ఆహ్వానంపై నెలరోజుల పర్యటనకై అమెరికా నీగ్రో నాయకుడు డా॥ మార్టిన్ లూథర్ కింగ్ యీ ఉదయం ఢిల్లీ చేరాడు నవయుగప్రవక్త మహాత్మాగాంధీ, అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన రాజకీయ నేత జవహర్లాల్ నెహ్రూల మాతృదేశమైన భారత దేశానికి తాము యాత్రికుడుగా వచ్చానని డా॥ మార్టిన్ అన్నాడు

గాంధి స్మారకనిధి కార్యదర్శి శ్రీ జి రామచంద్రన్ ఆయనకు సూలు దండవేసి ఆహ్వానించారు

.....

శ్రీరంగారావునాయుడు ఎం. ఎల్. సి. మృతి

హైదరాబాద్, ఫిబ్ర 10

ఉపాధ్యాయనియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనమండలికి ఎన్నికైన శ్రీ జి రంగారావు నాయుడు గతరాత్రి ఇక్కడ చనిపోయారు ఆయన మొన్న నే పర్యటనమండికిరిగివచ్చారు శ్రీ రంగారావునాయుడు పి ఐ బి గా చేసి రిటైరైనారు, ఎస్. ఎస్. ఎల్ సి రిజలుల కమిటీలో సభ్యుడుగా కూడా పనిచేశారు

...—

చేనేత వస్త్రాల అమ్మకంపై ప్రత్యేక రిబేటు

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

చేనేత వారోత్సవాల సందర్భంలో 1959 ఫిబ్రవరి 6వతేదీనుంచి 15వ తేదీవరకూ చేనేత వస్త్రాల అమ్మకంపై రూపాయకు 8 నయాపైసలు అదనపు ప్రత్యేక రిబేటును అనుమతించడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది.

ఇది ప్రస్తుతం యివ్వబడుతున్న రూపాయకు ఆరు నయాపైసల రిబేటుకు అదనంగా మంజూరుచేశారు.

మత్తాయ్ రాజీనామా లేఖలో రిమార్కులు

లోకసభహక్కుల సంఘానికి విచారణకై నివేదన

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

ఇటీవలివరకూ ప్రధాని ప్రత్యేక అసిస్టెంటుగా పనిచేసి రాజీనామా ఇచ్చిన శ్రీ ఎం ఓ మత్తాయ్ తన రాజీనామా లేఖలో పార్లమెంటును గురించి కావించిన రిమార్కులద్వారా సభాహక్కుల ధిక్కరణ నేరానికి పాల్పడినదీలేనిదీ విచారించేందుకు నేడు లోకసభవారు ప్రివిలేజెస్ కమిటీని కోరారు

మొదట సభాహక్కుల ధిక్కరణను గురించిన ప్రతిపాదన శ్రీ అటల్ బిహారీ వాజపేయి (జనసంఘం) తెచ్చారు. దానిపై చర్చ అనుమతింపబడింది ఈ సమస్యను ప్రివిలేజెస్ కమిటికి నివేదించాలన్న శ్రీ హిరేన్ ముఖర్జీ (కమ్యూ) తీర్మానాన్ని లోకసభ నేడు ఆమోదించింది

పార్లమెంటులోను పత్రికల్లోను ప్రభుత్వోద్యోగులను 'దుయ్యబట్టే తత్వం ప్రబలిపోయిందనీ, దీని వల్ల ఉద్యోగుల్లో నైతికత పడిపోతున్నదనీ ఆత్మగౌరవముగల వారెవరూ ప్రభుత్వోద్యోగాలకు గాని ప్రజాసేవారంగానికి కాని రారనీ శ్రీ మత్తాయ్ తన రాజీనామా లేఖలో పేర్కొనిన భాగంపై లోకసభలో ఆక్షేపణ తెలిపింది

ప్రధాని నెహ్రూ ఈ సమస్యపై మాట్లాడుతూ మత్తాయ్ లేఖాంశాలు దురదృష్టకరమైనవనే అంగీకరిస్తూ సభాహక్కుల ధిక్కరణ క్రిందికి వస్తాయో లేదో ఆలోచించాల్సిందన్నారు స్పీకర్ శ్రీ ముఖర్జీ తీర్మానాన్ని చర్చకు అంగీకరించినత్వాతమాట్లాడుతు లేఖలో సభాహక్కుల ధిక్కరణ అంటూ వున్నదని తాను భావించకపోయినా స్పీకర్ తీర్మానాన్ని అంగీకరించారు కనుక యీ విషయం పూర్తి విచారణకై హక్కుల కమిటికి నివేదించాలనే తాను కోరుతున్నానన్నారు అసలీ విషయంవిడిచివేయవలసిందన్న రాజా మహేంద్రప్రతాప్ సూచనను కూడ శ్రీ నెహ్రూ కాదన్నారు. లోకసభవారే సమస్యను పరిశీలించి శ్రీ మత్తాయ్‌ను సభకు హాజరు కావాల్సిందిగా కోరాలన్న శ్రీ బిజ్ రాజ్ సింగ్ సవరణ త్రోసివేయబడింది

భారతజాతీయ ఉత్పత్తి ప్రాజెక్టుకై 48లక్షల గ్రాంటు

అమెరికా సాంకేతిక సహకార మిషన్‌తో ఒప్పందం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

భారత జాతీయ ఉత్పత్తి ప్రాజెక్టునిమిత్తం అమెరికా సాంకేతిక సహకార మిషన్‌నుండి 48లక్షలకు పైగా గ్రాంటు లభించనున్నది. ఈ మొత్తంలో 25లక్షలు తక్షణమే అందగలదు.

కేంద్ర ఆర్థికశాఖ ప్రతినిధులు, అమెరికా సాంకేతిక సహకార మిషన్ ప్రతినిధులు నేడు ఇందుకు సంబంధించిన ఒప్పందంమీద సంతకాలు చేశారు

ఈ ప్రాజెక్టుక్రింద న్యూఢిల్లీలో జాతీయ ఉత్పత్తి కౌన్సిలు మరియాల్లు ప్రాంతీయ శాఖలు ఏర్పాటు చేయబడ్డాయి- 1961 నాటికి స్థానిక ఉత్పత్తి కౌన్సిళ్ళు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది విదేశీ మారకద్రవ్య భారాన్ని తగ్గిస్తూ దేశంలో వ్యావసాయిక పారిశ్రామిక ఉత్పత్తులను అధికం చేయడానికై అన్ని సంవత్సరాలను క్రోడీకరించి వినియోగించడమే యీ కౌన్సిళ్ళప్రయోజనం

బారత విద్యుచ్ఛక్తి సవరణ బిల్లుపై పార్లమెంటుసెలెక్ట్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

ప్రభుత్వ వ్యవస్థ అయినంత మాత్రాన సాధారణ వినియోగదారుకన్న ప్రాధాన్యం చూపి విద్యుచ్ఛక్తి సప్లయి లైసెన్సు ఇచ్చే అధికారం రాష్ట్రప్రభుత్వానికి ఉండరాదనీ సమాజానికి అత్యవసర సప్లయిల ఉత్పత్తి-నిర్వహణలకు చెందిన వ్యవస్థకు సంబంధించిన విషయంలో మాత్రం ఆ అధికారం వినియోగింపబడవచ్చునని పార్లమెంటు సంయుక్త సెలెక్టు కమిటీ ఇండియన్ ఎలక్ట్రిసిటీ (సవరణ) బిల్లుపై తన నివేదికలో పేర్కొన్నది.

సెలెక్టు కమిటీ అధ్యక్షుడు సర్దార్ భగుకుంసింగ్ నేడీ నివేదికను లోకసభలో ప్రవేశపెట్టారు

ఎంతబలవంతుడైనాసమర్థుడైనఒక్క సైనికుడుసమీచేయజాలనట్లే ఒక్క రైతు విడివిడిగా తాను సాధించదలిచిన ఫలితాన్ని సాధించజాలక పోవచ్చు- కాగా సహకారసేద్యం ఒక సైనిక స్ఫూర్తివంటిదని నెహ్రూ తెలిపారు-

సహకార సేద్యంవల్లభూమి స్వాధీనం నుండి తప్పిపోరు- సహకార సేద్యంద్వారా ఉన్న భూమి శాశ్వతం చేసుకోబడుతుందని చెప్పేవారు మిమ్మల్ని మోసగిస్తున్నారని గ్రహించండి అని నెహ్రూ హెచ్చరించారు- సహకార సేద్యమంటే అధికోత్పత్తికి చేతులు కలపడం మాత్రమేనని నెహ్రూ వివరించారు

అయినా ప్రజలు ఇష్టపడితే నే తప్ప బలవంతాన సహకార సేద్యాన్ని ప్రభుత్వం అమలుపరచబోదని కూడా నెహ్రూఅన్నారు. ఈ కొత్త పద్ధతిని అవగాహన చేసుకోడానికి రెండుమూడేండ్లు వ్యవధి ఇస్తామనీ యీలోగా నమూనా సహకార సేద్య సంఘాలు ఏర్పడే వాటి నిర్మాణకుగలఅధికార నిబంధనలు కొంతసడలింప బడాలని నెహ్రూ సూచించారు-

విస్తృతంగా భూములు గలవారు పెద్ద భూస్వాములు కొద్దిమందే ఉన్నప్పటికి కమతాలను పరిమితం చేయకపోతే ఒకవాటికయినా తిరిగి జమీందారీ పద్ధతి పోత్యక్షం కాగల ప్రమాదం ఉందని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు

విదేశాల్లోవలె శాస్త్రీయ విజ్ఞానం ద్వారా సంపత్తిని సృష్టించాలనీ సంపత్తినిపొంది ఉండాలనుకోడం కన్న సృష్టించాలనుకోడం యీనాడు చాల అవశ్యకమైన తత్వమనీ ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

ప్రధానినెహ్రూ1857లోమీరటు పాత్రను గురించి ఉగ్గడించారు.

ఢిల్లీనుండి రాగానే ఆయన శ్రమదానంతో నిర్మింపబడిన మైబుపాడవు పక్కారోడ్డునకు గ్రామ పంచాయత్ ఘర్‌కు ప్రారంభోత్సవం జరిపారు- గత 8 సంవత్సరాలలో బావులీ ప్రజలు వస్తురూపేణా ధనరూపేణా లక్షన్నర విలువగల విరాళాలు అభివృద్ధి పనులకయి సమకూర్చారు

దేశంలో గడియారాల ఫ్యాక్టరీ స్థాపన

ఈనెల మూడోవారంలో కొన్ని విదేశీసంస్థలతో కేంద్ర ప్రభుత్వ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

భారతదేశంలో గడియారాల తయ్యారీ పరిశ్రమ స్థాపనకుగుంచి పన్నెండు ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరాయనీ వాటిని పరిశీలిస్తున్నామనీ లోకసభలో నేడు పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా వెల్లడించారు.

చేరిన ప్రతిపాదనల్లో రెండు, మూడు చాల ఆకర్షకంగా ఉన్నందున ఆ ప్రతిపాదకులను యీ నెల మూడోవారంలో చర్చలకై ప్రభుత్వం ఆహ్వానించిందట

గడియారాల ఫ్యాక్టరీ స్థాపనకు స్విట్జర్లండ్‌నుండే కాక జర్మనీ, జపాన్, బ్రిటన్‌లలోని సంస్థలనుండి కూడా ప్రతిపాదనలు చేరాయని శ్రీ షా చెప్పారు

స్విట్జర్లండు నుండి చేరిన ఒక ప్రతిపాదనలో గడియారాల తయ్యారీలో భారతీయులకు 23 స్కాలర్‌షిప్పులివ్వడానికి, 250 మందికి ఏటా శిక్షణనిచ్చే సంస్థ ఇండియాలో నెలకొల్పడానికి సూచన లివ్వబడ్డాయనీ ప్రభుత్వం అధికారికంగా యీ సూచనలు అందేందుకుగాను వేచి ఉన్నదనీ శ్రీ షా తెలిపారు

ఫ్రెంచి భూభాగాలు

విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీమతి అహ్మద్ ప్రశ్నకు జవాబిస్తూ లోకసభలో- ఫ్రెంచి భూభాగాల ప్యాధీనాన్ని గురించిన న్యాయ వ్యవహార మంత్రాంగం ఏప్రిల్ 28 న ప్రారంభమయ్యే ఫ్రెంచి పార్లమెంటు శిఖరాంతో ప్రధానాంశంగా ఉండగలదని తెలిపారు-

దొంగ పాస్‌పోర్టులు

చౌధరీ ప్రతాప్‌సింగ్ దౌల్తా ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని నెహ్రూ పంజాబ్‌లో దొంగ పాస్‌పోర్టుతో ప్రయాణాలు చేయడాన్ని ప్రోత్సహించడం "ఒక పరిశ్రమ"గా తయారైందనీ దీనివెనుక ఏదైనా విమాన యాన సంస్థకలదేమో తెలియదనీ అన్నారు- ఇటువంటి నేరాలు జరుగకుండా నిరోధించాలని ప్రభుత్వం తగు చర్యలాలోచిస్తున్నదనికూడా ఆయన అన్నారు-

ఈయేడాది లలితకళా అకాడెమీ బహుమతులు

శ్రీ రెడ్డెప్ప నాయుడుకు ప్రశంసా పత్రం

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

లలితకళా ఎకాడమీక్రింద పేర్కొన్న కళాకారులకు యీ యేడాది బహుమతులు ప్రకటించింది ఈ నెల 11 వ తేదీన ప్రారంభమయ్యే జాతీయ కళా ప్రదర్శనంలో ఈ బహుమతి పొందిన చిత్రాలను ప్రదర్శిస్తారు

బహుమతి నిర్ణాయక సంఘం గత నెల 27 నుంచి 31 వ తేదీ వరకూ న్యూఢిల్లీలో సమావేశమై 486 మంది కళాకారులు పంపిన 1126 చిత్రాలనూ, శిల్పాలనూ పరిశీలించింది, వాటిలో మూట ఎనభై ఏడింటిని (171 వర్ణ చిత్రాలూ రేఖా చిత్రాలూ, 16 శిల్పాలూ- వీటిని 183 గురు కళాకారులు పంపారు) సూత్రమే ఎంచుకున్నారు

వాటిల్లో కింది వాటికి బహుమతులివ్వాలని యీ సంఘం నిర్ణయించింది

ఆధునిక విభాగం రామన్ ఆర్, కనేరియా [ఆలోకు శిల్పం] ఎస్ జగన్నాథన్ [మృత్యుచ్ఛాయ] మహమ్మద్ యాసిన్ [పెళ్ళి ఊరేగింపు] ఉన్నత పరిశంస పొందినవి ఎమ్ రెడ్డెప్ప నాయుడు [పంటలులో] పి-ఎల్-తైక్ [కాంపోజిషన్] సంప్రదాయ వ

రెండవ ప్రణాళికను విజయవంతం చేయాలి

అదిలాబాద్ జిల్లా మన్నూర్ సభలో ప్రసంగాలు

అదిలాబాద్, ఫిబ్రవరి 10

భూ సంస్కరణలు, రెండవ పంచవర్ష ప్రణాళిక, పంచాయత్ కమిటీలు, వాణిజ్య పంటలపన్ను ప్రాధాన్యాన్ని వివరిస్తూ స్థానిక కమ్యూనిస్టు మరియు కిసాన్ సభ నాయకులు గత గురువారం మన్నూర్‌లో జరిగినసభలో ప్రసంగించారు ఈసభ లోక్ శాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో జరిగినది డాక్టరు మాధవరావు దీనికి అధ్యక్షత వహించారు

శ్రీ ఎ- బుల్ వావార్ ఎమ్-ఎల్-ఎ-కె-నారాయణ శాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి లక్ష్మణ్ రావు సూర్య లోక్ కిసాన్ సభ అధ్యక్షులు ఎస్-కె- అహ్మద్ ఈ సభలో మాట్లాడారు ప్రజలు రెండవపంచవర్షప్రణాళిక అమలుకు తోడ్పడాలని ఈ ప్రణాళికను విఫలం చేయాలని ప్రయత్నించే అభివృద్ధి నిరోధకుల ఎదిరించాలని వీరు కోరారు

మన్నూర్‌లో కిసాన్ సభశాఖ ఏర్పరచబడినది

కంబోడియా ప్రధాని జకార్తాకు రాక

జకార్తా, ఫిబ్రవరి 10

కంబోడియా ప్రధాని సరోత్తం సిహానాక్ ఐదురోజుల అధికార పర్యటన నిమిత్తం విమానంలో యిక్కడికి వచ్చారు.

దొంగలు & వన్యమృగముల బారినుండి కాపాడుకోండి!



8 ఆటోమేటిక్ షాట్స్‌తో గల అందమైన రివాల్వర్ వనవిహారము, ప్రయాణము, డ్రామా మున్నగు సమయములో మీకు సహాయ పడును బరువు తక్కువ అన్ని రకాల సైజులలో లభించును పెద్ద ధ్వని, గొప్ప పేలుడు గలిగి వైఅపాయములనుండి రక్షించును

ధర.	888	999
	రు. 10 50	రు. 15-00

25 తూటాలుఉచితం, అదనపు 25 తూటాలకు రు 1-50 నూరు తూటాలు రు 5/-, లెదర్ కేసు రు 8/- లూబ్రికేటింగ్ ఆయిల్ బాటిల్ రు 1/- పోస్టేజి రు 2/-, రెండు విస్తోళ్లు లేక అంతకన్న ఎక్కువ వాటికి అర్డర్లు యిచ్చే యెడల పోస్టేజి ఉచితము అర్డర్లు వి పి ద్వారా పంపబడును లైసెన్సుఅవసరము లేదు.

Atom eocrpioration. (G. P)
P.o Box No 4088.
BOMBAY. 7.



బ్రాంచి ఆఫీస్.-
35560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

4 వ దిగ్విజయ సంయుక్తవారం

ముఖ్యంగా దంపతులు చూచి తీరవలసిన చిత్రం .

శ్రీ వెంకటేశ్వరవారి

సతీ సుకన్య

రాజేశ్వర్ సికింద్రాబాద్ కమల్ హైదరాబాద్

అటల సమయాలు 6-15, 9-30

మహేశ్వరి పిక్చర్స్ విడుదల

Trupix.

విళంబి సం॥ మాఘ శుక్ల చవితి
శ 4 2 ఉ భా రా 3-1
వ వ 11-19 మొ 1-4 వరకు
(శాలివాహన శకము 22-11-1880)
1959 ఫిబ్రవరి 11 బుధవారము

సలహా

"నేను యువకులకు తరచుగా రెండు ముఖ్య విషయాలను గురించి చెబుతూ ఉంటాను. ఒకటి స్వతంత్రంగా ఆలోచించడం, రెండవది పెద్దలను గౌరవిస్తూ వారి అనుభవాన్ని జీర్ణించుకొని వారి కంటె ఒక అడుగు ముందుకు వేయడానికి ప్రయత్నించటం. పెద్దలు కొన్ని తప్పులు చేసి ఉండవచ్చును. అయినా వారి తప్పులన్నీ మన్నించి వారి పట్ల కృతజ్ఞతాభావం కలిగి మెలగాలి. వారందించే జ్ఞానము మీ సేవకు ప్రధాన సాధనమనే విషయం మరువరాదు."

--- వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 ఫిబ్రవరి 11

బుధవారము

వెనుకబడిన తరగతులు

కొన్ని రోజులక్రింద పట్టంచెరువులో జరిగిన సమావేశాలయందు ప్రసంగించుచు, ప్రస్తుతము హరిజన సమస్యాపరిష్కారానికి మనముఅనుసరించుచున్న విధానములో కొంత మార్పు రావలెనని కేంద్రకమ్యూనిటీ అభివృద్ధిమంత్రి శ్రీ దేశాయి సూచించిరి అసలు యీవిషయమై మన సాంఘిక దృక్పథ మే పరివర్తనము పొందవలెనని కూడ వారు నొక్కి తెలిపి యున్నారు హరిజనులనుగూర్చి మరియు వెనుకబడిన తరగతులనుగూర్చి మనము యీ నాటిపరిస్థితులకు అనుగుణముగా ఆలోచించుకొనవలసి యున్నది. కొన్ని సంవత్సరాల క్రిందటి పరిస్థితులకు, యీ నాటి పరిస్థితులకు వ్యత్యాసము కలదు. గడచిన దశాబ్దములోని పరిణామాలను మనము యీ సందర్భమున గమనించి, ముందడుగు వేయవలసి యుండును.

హరిజనులను గూర్చి కొన్ని దశాబ్దాల క్రింద నుండినభావాలు యీ నాడు ప్రజలలో లేవు జాతిపిత గాంధీజి ప్రభృతులకృషి వలన, యీ నాడు దేశములో హరిజనులు అంటరాని వారుగా పరిగణించ బడుటలేదు అస్పృశ్యత ఇంచుమించుగా తొలగించి వేయ బడినదనికూడ చెప్పవచ్చును. కావున యీ నాడు యీ సమస్యను మనము సాంఘిక దృక్పథముతో కాక, ఆర్థిక దృక్పథముతో ఆలోచించవలసి యున్నది ఆర్థికముగా హరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యము నీయవలసి యున్నది.

వెనుకబడిన తరగతుల సమస్యనుగూడ ఆర్థిక దృక్పథముతోనే పరిశీలించుట మిక్కిలి ముఖ్యము ఒక కులమునందు జన్మించినంత మాత్రాన ఒక వ్యక్తిని, అతని ఆదాయమును, ఆర్థిక పరిస్థితిని గమనించక వెనుకబడిన వానిగా పరిగణించుట సమంజసమైన పద్ధతి కాజాలదు నెలకు వేయిరూపాయలకుపైగా వేతనము తీసికొను వ్యక్తులను, లక్షల రూపాయలను వర్తక వ్యాపారాల ద్వారా ఆర్జించు కుటుంబాలను వెనుకపడిన తరగతులకు చెందినట్లుగా భావించి, ఆర్థికముగా యెంత చితికిపోయి నప్పటికిని, తిండికి, బట్టకు ఆధారములేని పరిస్థితిలో నున్నప్పటికిని కేవలము ఉన్నతవర్గాలని చెప్పబడు వర్గాల్లో జన్మించినంతమాత్రాన మరికొందరిని వెనుకబడినట్లుగా భావించకపోవుట దేశాభ్యుదయ కరమైన దృక్పథము కాజాలదు.

శ్రీ దేశాయి చేసిన ప్రసంగములోని యీ సంగతులు గమనించదగి యున్నవి. "..... ఈ నాడు భారత దేశసమాజములో సమస్యలుగా భావించదగిన తరగతులు రెండే కలవు ఆర్థికముగా సర్వసౌకర్యాలు కలిగిన తరగతి మొదటిది. అటువంటి సౌకర్యాలులేని తరగతి రెండవది ఈ రెండవ తరగతికి చెందిన వారికి అవసరమైన ఆర్థిక సౌకర్యాలు లభింపజేయుట యీ నాడు మన ప్రాథమికసంస్థలైన పంచాయత్ సమితులు మొదలైన వాని ప్రధాన కర్తవ్యమై యున్నది మొదటి తరగతికి చెందినవారు రెండవతరగతికిచెందిన వారిమీద ప్రాబల్యము పొంది, అధికారము చేయుపరిస్థితిని తొలగించవలసి యున్నది." పేదతనము యెక్కడనున్నను దుస్సహమైనదిదానని నిర్మూలించుటమనకర్తవ్యమై యున్నది ప్రతి వ్యక్తికిని, అతడు యేవర్ణమునకు చెందినప్పటికిని, కనీస జీవిత అవసరాలైన బిండి, బట్ట, నీడ లభింప జేయవలసిన అవశ్యకత కలదు మనది శేయోరాజ్యము శ్రేయో రాజ్యము యొక్క ప్రధానలక్ష్యము ఇదియే. మన రాజ్యాంగము సర్వజనులకు సమాన అవకాశాల పూచీ నిచ్చుచున్నది ఇందుకు అనుగుణముగా మన విధానాలు నిర్ణయింపబడి అమలు జరుగవలసి యుండును.

వచ్చే సంవత్సరం సోషలిస్టుల ఉద్యమం

శ్రీ మధులిమాయె వివరణ

మద్రాసు, ఫిబ్ర 10

భారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయె ఇక్కడ పార్టీ జాతీయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 1960-61 సంవత్సరంలో అరెస్టు కావడానికిగాను అధమం 50 వేలమంది వాలంటీర్లను చేర్చుకోవాలని అన్నారు భూములులేని వారు శాంతియుతంగా భూములను ఆక్రమించుకోవడం, మంచి జీతాలకు కార్మికుల సమ్మెలు, పికెటింగ్‌లకు పార్టీ పూనుకొంటుందని ఆయన వచ్చే సంవత్సరంలో దేశవ్యాపిత ఆందోళన కొనసాగగలదు.

.....

పాట్నా జిల్లాలో కాంగ్రెస్ వాది హత్య

పాట్నా, ఫిబ్రవరి 10

పాట్నాజిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కైకిశోర్ సింగ్‌ను మొన్న పాయంత్రం పాట్నా జిల్లాలోని పూన్‌పూన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఎవరో కత్తితో పొడిచి చంపారు.

ఈతను తన గ్రామంనుండి రైల్వే స్టేషన్‌కు వెళ్ళుచుండగా త్రోవకాచి ఈ అకృత్యాన్ని చేశారు.

'కాంగ్రెసు బలహీన పడగల తరుణం'

భిన్నవాదుల ప్రత్యేక ప్రతిపక్ష నిర్మాణ నిర్ణయంపట్ల రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ అభినందనలు

విజయవాడ, ఫిబ్రవరి 10

భిన్నవాదులు కాంగ్రెసు నుండి విడివడి వేరేపార్టీని ఏర్పాటుచేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూఆకొత్త పార్టీ రాష్ట్రప్రజల శ్రేయస్సు దృష్ట్యా ప్రజాస్వామ్య కార్యక్రమాల్ని చేపట్టి ఇతర వామ పక్షాలతోసహకరిస్తుందనిఆశిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ కార్యవర్గం ఒక ప్రకటనచేసింది

రాష్ట్ర కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యవర్గ సమావేశం గత మూడు దినాలుగా జరుగుతూ, నిన్నముగిసింది

కాంగ్రెసు మంత్రివర్గం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు విజయవంతంగా ఎదుర్కొనడానికి శాసన సభలోను బయటగల ప్రతిపక్షాలన్నీ సమైక్యంగాకృషిచేయాలని నేడు విడుదలచేయబడిన ప్రకటనలో రాష్ట్ర కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యవర్గము పేర్కొంది గత నాల్గేళ్ళుగా ప్రజాభివృద్ధిపట్ల కండ్లు మూసుకొని రాష్ట్ర ప్రభుత్వం భరించరాని పన్నులను ప్రజలపై విధించిందని కూడా ప్రకటనలోఉంది కాంగ్రెసు మంత్రివర్గం భూస్వాములకు మేలుచేస్తూ భూముల నుండి కౌలుదార్లను తొలగించడంలో సాయపడిందనీ, బంజర్లనుండి పేదవారిని తొలగించి సొంతపార్టీవారికి రాజకీయ బాధితుల పేరుతో భూములిప్పించిందనీ యీ ప్రకటనలో ఆరోపించారు

మంత్రివర్గమే రాజ్యాంగ విరుద్ధంగా అక్రమంగా పరిపాలనా వ్యవహారాల్లో జోక్యం కల్పించుకొని కేవలం స్వార్థవర్గ ప్రయోజనాలతోపం పనిచేస్తున్నదంటూ ప్రభుత్వంలో కులమత అశిత పక్షపాతాలు లంచగొండితనం మితిమీరిందనీ ప్రజలపై దమననీతి అనుసరించబడుతున్నదనీ ఉద్యోగులకు సరైన జీతాల స్కేళ్ళు నిర్ణీతపరుపబడలేదనీ ధరల పెరుగుదల అరికట్టబడలేదనీ విమర్శన కావించబడింది కూడా

ఈపరిస్థితుల్లో కాంగ్రెసు గుత్తాధికారం బలహీనపరచబడి ప్రతిపక్షం బలవంతంకావడం అవసరం కనుక కాంగ్రెసు భిన్నవాదుల ప్రతిపక్ష నిర్మాణ నిర్ణయాన్ని రాష్ట్ర కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యవర్గం అభినందించింది

విద్యావ్యవస్థలో సరియైన మార్పులు

బాగా ఆలోచించిన తరువాత తీసుకొని రావాలని సయిదీన్

వరంగల్, ఫిబ్ర 10

భారత ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి ప్రొ॥ కె- జి- సయిదీన్ వరంగల్‌లో జరిగిన బేసిక్ విద్యాగోష్ఠికి ఒక సందేశాన్ని పంపుతూ విద్యావ్యవస్థలో ఎట్టి పెద్దమార్పునయినా తేవాలంటే జాగ్రత్తగా ఆలోచించడం, ప్రయోగాన్ని జరపడం అవసరమన్నారు కొత్త పద్ధతిద్వారా సాంప్రదాయకమైన పాఠ్యవ్యవస్థను మార్చగోరుతున్నామని ఆయన పేర్కొన్నారు.

బేసిక్ విద్య జాతీయ వ్యవస్థగా అంగీకరించబడిన తరువాతకూడ బేసిక్ పాఠశాలలపై చాల విమర్శ చేయబడుతున్నది ఈ విషయాన్ని గోష్ఠివరిశీలిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు-

కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు తన సందేశంలో గోష్ఠి చాల ఉపయోగకరం కాగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు

ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ మన్నారాయణ తన సందేశంలో పెద్ద నగరాలన్నిటలోనూగల బేసిక్ పాఠశాలల్ని నెలకొల్పడం ద్వారానే బేసిక్ విద్యనువ్యాప్తి పరచవచ్చునని ఆయన వ్రాశారు-

మాజీ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్కోటి తన సందేశంలో బేసిక్ పాఠశాలలుగా మార్చిడి చాల స్వల్పంగా జరుగుతున్నది- భారత దేశంలో 38,371 బేసిక్ పాఠశాలలున్నవి

బేసిక్ విద్య ప్రత్యేకోద్యోగి శ్రీ డి- ఎల్- ఆనందరావు బేసిక్ శిక్షణను పొందిన ఉపాధ్యాయుల సంఖ్య చాల తక్కువగా ఉన్నదని అన్నారు-బేసిక్ విద్యాసంస్థలు పరిపూర్ణ ప్రాతిపదికపై నడిచేటట్లు చూడాలి-

సమర్థులైనవారు పురోగమించవచ్చు

న్యాయవాద వృత్తి భవిష్యత్తుపై శ్రీ బ్రహ్మానంద రెడ్డి భావం

హైదరాబాద్, ఫిబ్ర 10

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నిన్న ఉదయం లా కళాశాల ఉదయం సెషన్ వారి వీడ్కోలు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ న్యాయవాద వృత్తి ప్రాధాన్యమును వివరించారు న్యాయవాద వృత్తిలో రద్దీ ఎక్కువైనా సమర్థతగల్గి కష్టించి పనిచేసేవారు ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని ఆయనన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం రాజకీయ నాయకులుగా న్యాయవాదులే వచ్చేవారని వివరిస్తూ తమ భవిష్యత్‌ను తీర్చి దిద్దగల అలవాట్లను కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు- లా కళాశాల కొత్త భవనం త్వరలో నిర్మించబడగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు-

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ జి వి సుబ్బారావు అంతకుముందు కళాశాల పురోభివృద్ధిని వివరించారు

విద్యార్థి సంఘార్థ్యక్షుడు శ్రీ ఎం రామచంద్రరావు మంత్రిని ఆహ్వానించారు కార్యదర్శి శ్రీ ఎల్- సి- కృష్ణారెడ్డి విద్యార్థిసంఘ కార్యకలాపాలపై నివేదికను చదివారు సంయుక్త కార్యదర్శి శ్రీ ఘౌసుద్దీన్ వందన సమర్పణం గావించారు

న్యాయవాద వృత్తి భవిష్యత్తుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డి అధ్యక్షతలో గోష్ఠితో ఉత్సవం ప్రారంభమైనది

(ఎ-ఎన్-ఎస్-)

.....

శ్రీ అజయ ఘోష్

మాస్కోనుండి పెకింగ్‌కుచేరిక

లండన్, ఫిబ్రవరి 10

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నిన్న సాయంత్రంమాస్కోనుండివిమానంలో పెకింగ్ వెళ్ళారు ఆయనమాస్కోలో ఉండగా 21 వ కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుకు హాజరైనారు

పెకింగ్ చేరగానే విమానాశ్రయంలో చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ ఉపాధ్యక్షుడు వియుపావోచితదితరులు ఆయనకు స్వాగతమిచ్చారు

హత్యకు దారితీసిన ఆస్తి

పంపిణీ వివాదం

జహీరాబాద్, ఫిబ్రవరి 10

భూమి పంపిణీలో వచ్చిన కలహాల ఫలితంగా కోహిర్ గ్రామంలో మహ్మద్ ఇబ్రహీం అనేవాడు తన వినతండ్రి అమీర్ అలీనిహత్యచేశాడు హంతకుడు తప్పించుకొని పారిపోయాడు పోలీసులు గాలిస్తున్నారు.

హరిజనాభ్యుదయం

గవర్నర్ శ్రీ సచార్ సూచన

(మా వి)

వల్లెపాడు(నెల్లూరు), ఫిబ్ర 10

"హరిజనులకు సమాజాభ్యుదయ కృషి సమానంగా జరుగాలంటే ముఖ్యంగాహరిజనులు దేహశుద్ధికంటె ఆత్మశుద్ధి చేసుకోవడం ఎంతైన అవసరము" అని ఫిబ్రవరి 6వ తేదీన నెల్లూరు జిల్లా వల్లెపాడు గాంధీ ఆశ్రమంలో గత 80 వ తేదినుండి జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అస్పృశ్యతా నివారణ ప్రచారకుల శిక్షణ శిబిరమును సందర్శించిన సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఉద్ఘాటించారు.

వల్లెపాడు గ్రామం నెల్లూరుకు 8 మైళ్ళ సమీపంలో వున్నది. ఆగ్రామంలో 1921 నుండి గాంధి ఆశ్రమం నిర్వహించ బడుతున్నది ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘ ఆధ్వర్యాన ఆ శిబిరము నిర్వహించబడుచున్నది. గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ రాగానే శిబిర ప్రిన్సిపాలు శ్రీ ఆర్ కె రామలింగారెడ్డి, ప్రదేశ్ హరిజన ప్రధాన కార్యదర్శి శ్రీ ఊటుకూరు నరసింహారావు ప్రదేశ్ ప్రచారకులు శ్రీ యస్- నాగప్ప, జిల్లా హరిజన సేవక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ యి పట్టాభి రామిరెడ్డి, శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు, శ్రీ ఆర్- వి- శేషాద్రి, యింకా తదితర శిబిర ప్రచారకులు ఘనమైన స్వాగతమిచ్చారు

ప్రార్థనతో సభా ప్రారంభమైనది శ్రీ ఆర్-కె- రామలింగారెడ్డి గవర్నరుకు స్వాగతంచెప్పుతూ ప్రదేశ్‌లో జరుగుతున్న హరిజన సంఘ విషయాలను సంక్షిప్తంగా వివరించారు

తర్వాత గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ యిలా ఉపన్యసించారు

"అస్పృశ్యతా నివారణ మాటలు, చేతలుగాక ఆత్మ విశ్వాసంతో ఏవిధమైన పనినికూడా నిర్వహించవచ్చుమనగల హరిజనులు తప్పక ఆత్మ విశ్వాసంతో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఆర్థిక స్తోమతతోపాటు సమాజంలో గౌరవాన్ని సంపాదించాలి నేను ఈ ఆశ్రమమును చూస్తూ వుంటే గత జీవితంలో స్వాతంత్ర్య సమరంలో కొన్ని ఘట్టాలు స్మరణకు వస్తున్నాయి బ్రిటిషు పరిపాలనలో భారతీయులలో మత కలహాలను రేకెత్తించి, ఐక్యతను భంగపరచడమేగాక, హరిజనాన్ని పెత్తందారులు- ఇప్పుడు బాలికలు పాడిన పాటలో హరిజనులనే తేడా పోయిందని, అనేక విధములైన పదుపాయాలు ప్రభుత్వం చేసిందనీ అర్థం యిచ్చే పాటవిని వారు చాలసంతోషమైంది ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంతో పాటు హరిజన సేవాసంఘం వారు కూడా అస్పృశ్యతా నివారణకై చేస్తున్న తీవ్రమైన కృషి కొనియాడదగినదని" గవర్నరు ప్రసంగాన్ని హరిజన సేవాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఊటుకూరు నరసింహారావు తర్జుమా చేశారు తదుపరి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా గవర్నరు తెలుసుకొన్నారు ప్రారంభంలో శ్రీ వాగప్ప మాట్లాడారు శ్రీ యి పట్టాభి రామిరెడ్డి వందన సమర్పణంతో సభ ముగిసింది. హరిజనులకు సాంఘిక సంక్షేమ శాఖవారు యిచ్చిన వస్త్రాలను శ్రీమతి లలితా సచార్ బహూకరించారు

సరిహద్దు గ్రామంలో పాక్ దళాలకాల్పులు

నాలుగు రోజులుగా కొనసాగుతున్న వైనం

కరీంగంజి, ఫిబ్ర 10

ఇక్కడికి 32 మైళ్ళ దూరములోగల సరిహద్దులోని భారత గ్రామం హర్తకిల్లాలోపాకిస్తాన్ సైనికుల కాల్పులు యింకనూ కొనసాగుతున్నవని ఒక అధికార ప్రతినిధి తెలియజేశారు

పాకిస్తాన్ దళాలు గత నాలుగు రోజులలో 50 వేల రౌండ్లు కాల్చారు

కాచార్ పోలీసు సూపరింటెండెంటు నిన్న పథారియా సరిహద్దులో పర్యటించారు

ఈకాల్పులకు భారత దేశం తీవ్ర నిరసనను తెలిపింది

....—

సర్వోదయ మేలా

హైదరాబాద్, ఫిబ్ర 10

సర్వోదయమేలా (గాంధీజీ అస్థికల నిమజ్జనదినం) ఫిబ్రవరి 12తేదీ ఉదయం 9నుండి 12మధ్య సంగంలోని కాపూ ఘాటువద్ద జరుగుతుంది శ్రీమతి లీలా మణివాయిడు అస్థికలు ఆరోజు ఉదయము 9 గంటలకు నీట కలపబడుతున్నవి

ఆరోజున ప్రార్థనలు, నూలు వడకడం మున్నగునవికూడ కార్యక్రమములో ఉంటాయి

అఖిల భారత ఆయుర్వేద సమ్మేళనం

ఈ నెల 22న ఢిల్లీలో ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 10

అఖిల భారత ఆయుర్వేద సమ్మేళనం ఢిల్లీలో యీ నెల 22 నుండి 25 వరకు జరుగును ఈ మహాసభకుఆంధ్ర ప్రాంతమునుండి బయలుదేరు సభ్యులు ముందుగా తెలిపిన రైల్వే కన్సెషన్ ఫారములు పంపబడును. ఒక వైపు చార్జీతోవెళ్ళి రావచ్చును ఇది చాలా ముఖ్యమయిన సమావేశము గనుక రాదలచిన ప్రతినిధులు డా॥ ప్రకాశం చంద్రశతవధి కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి గవర్నర్‌పేట విజయవాడ విలాసమునకు వ్రాసిన కన్సెషన్ ఫారములు పంపబడును. తెలంగాణా ప్రాంతములోని ప్రతినిధులు పండిత విటివి రామానుజస్వామి ఆయుర్వేద కళా భవనం లింగంపల్లి హైద్రాబాదునకు వ్రాసిన అక్కడనుండి రైల్వే కన్సెషన్ ఫారములు పంపబడును

తాత్కాలికంగా డల్లెస్‌పదవీ విరమణ

అనారోగ్య కారణాలవలన కొన్నివారాల సెలవు: వాల్టర్ రీడ్ ఆసుపత్రిలో చేరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 10

అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ అనారోగ్య కారణాలవలన "స్వల్పకాలంపాటు" తమ పదవి నుండి తప్పుకొన్నట్లు వైట్ హౌస్ ప్రకటించినది.

డల్లెస్ నేడు వరి బీజానికి ఆపరేషన్ చేయించుకొనే నిమిత్తం వాల్టర్ రీడ్ మిలిటరీ ఆసుపత్రిలో చేరారు

డల్లెస్ ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖలో యీ విషయాన్ని పేర్కొని ఆరోగ్యాన్ని కోలుకొనే నిమిత్తం కొన్ని వారాలపాటు విశ్రాంతిని తీసుకోగోరుతున్నానని వ్రాశారు.

ఐసెన్‌హోవర్ డల్లెస్ విజ్ఞప్తిని అంగీకరించి విదేశాంగశాఖ ఉపమంత్రి క్రిస్టియన్ హెర్టర్‌కు విదేశాంగమంత్రి పదవిని తాత్కాలికంగా యిచ్చారు- ఆయన హాజరీ కానప్పుడు ఆర్థిక వ్యవహారాల ఉపమంత్రి డగ్లస్ డిల్టన్ డల్లెస్ పనిని చూస్తారు

"ఇతర బాధ్యతలు లేనప్పుడు బెర్లిన్ తదితర సమస్యలపైసోవియట్ వైఖరింపుల్ని గురించి సాకల్యంగా ఆలోచించే అవకాశము లభిస్తుందని ఆశిస్తున్నాను" అని డల్లెస్ ఐసెన్‌హోవర్‌కు వ్రాశాడు సంప్రదింపులకు తాను సిద్ధంగా ఉంటాననీ, కొద్ది వారాల అనంతరం తిరిగి పదవిని స్వీకరిస్తాననీ డల్లెస్ పేర్కొన్నాడు.

డల్లెస్ విమానంలోయిక్కడికిరావడంచూసిన విలేకరులు ఆయన చాలా ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నట్లు పేర్కొన్నారు

హెర్టర్ రెండువారాల సెలవుపై వెళ్ళినందున ఆయనవచ్చేవరకూ డిల్టన్ డల్లెస్ పనిని చూస్తారు

.....

భారత వైద్యసంఘ రజతోత్సవాలు

ఫిబ్రవరి 11 నుండి 18 వరకు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

భారత వైద్యసంఘరజతోత్సవాలు ఫిబ్రవరి 11 నుండి 18 వరకూ బషీర్‌బాగ్‌లోని గాంధీ వైద్యకళాశాల భవనంలో జరుగుతాయి

ఫిబ్రవరి 11 తేదీ ఉదయం 11 గంటలకు 8 గంటలకు మళ్లీ సాయింత్రం 6 గంటలకు వివిధఅంశాలపై గోష్ఠులు ఫిల్ము ప్రదర్శనలు జరుగుతాయి ఫిబ్రవరి 18న ఎన్టివిషన్‌తోబాటు 2 అణాల రేటున వైద్య పరీక్ష అందరికీ చేయబడుతుంది

ఫక్రాబాదులో కస్తూర్బా సేవా సదన్

శ్రీ పాడాచే శంకుస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

నిజామాబాద్ జిల్లా ఫకాబాద్‌లో కస్తూర్బా సేవా సదన్‌కు శంకుస్థాపనోత్సవాన్ని శ్రీ పాచ్-సి పాడా, (ఎం పి) జరిపారు ఈభవనం పిల్లలు, స్త్రీలవిద్యకు వినియోగించబడుతుంది కాందిశీకులకు చేతివృత్తులలో శిక్షణ యివ్వబడుతున్నది.

.....

అమ్మాయి కురులపై మోజు

కత్తిరించ ప్రయత్నించిన వ్యక్తికి జరిమానా

లండన్, ఫిబ్రవరి 10

నిడుపాటి నిగనిగలాడే స్త్రీల కురులంటే తనకు అధికమోజని అంగీకరించిన ఒకవ్యక్తి 20సంవత్సరాల హిందూ బాలిక సినిమా చూస్తుండగా ఆమె మూడు అడుగుల పొడవుగల కురుల కత్తిరించ ప్రయత్నించినందుకు కోర్టులో విచారింపబడినాడు

ఈతనిపేరు హెర్బర్ట్ స్కెట్టిన్ వయస్సు 59 సంవత్సరాలు బాలిక పేరువిర్పులాబారాయణేబాయిపటేల్ స్కెట్టిన్‌కు 15 స్టెర్లింగ్‌ల జరిమానా విధించబడినది. కురుల కత్తిరించ ప్రయత్నించడంలో శారీరకంగా నష్టాన్ని కలిగించ ప్రయత్నించాడని ఈతనిపై రెండు కత్తెరలు దొరికినవని ఆరోపించబడినది.

తన కురుల ఎవరో గుంజుతున్నట్టు పసిగట్టి మరొకరి సాయంతో స్కెట్టిన్‌ను పట్టుకొనడమైనదని తర్వాత చూచుకొనగా తన కురులలో ఒక భాగం కత్తిరింపబడినవని స్పష్టమైనదని దువ్వుకొన్న మీదట రెండు అడుగుల పొడవు వెంట్రుకలు కొన్ని ఊడి వచ్చినవని కోర్టులో తెలిపినది

జడ్జి శిరోజములనేవి స్త్రీకి గర్వింపదగిన సౌందర్య సామగ్రి అని అట్టి ఆస్తిని గుంజడం లేక కత్తిరించడం తప్పిదమని తీర్పులో చెప్పారు.

చిన్న కండ్లేరు, మొండికట్ట ప్రాజెక్టులు

శ్రీ జె. వి. నరసింగరావుచే శంకుస్థాపన

హైదరాబాదు, ఫిబ్ర 10

ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల శాఖా మాత్యులు శ్రీ జె వి నరసింగరావు గారు 8-2-59 తేదీన చిన్న కండ్లేరు, మొండికట్ట ప్రాజెక్టులకు శంకుస్థాపన గావించారు

చిన్నకండ్లేరు ప్రాజెక్టు మార్కాపురం తాలూకా పుల్లల చెర్వుగ్రామానికి సమీపంలోవుంది దీనినిర్మాణానికు 5 9 లక్షలు కాగలదు దీని క్రింద 658 ఎకరాలు సాగౌతుంది మొండికట్ట ప్రాజెక్టు కంభం తాలూకాసంజీవరావుపేట దగ్గర నిర్మింపబడుతుంది. దీనికి రు 1 42 లక్షలు ఖర్చుకుతుంది దీనిక్రింద 200 ఎకరాలు సాగుకు వస్తుంది

శ్రీ నరసింగరావుగారు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ- ఆర్- వెంకటాచలమ్, సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ హసన్ అలీ తదితరులు వెంటరాగా 8-2-59 తేది ఉదయం 10 గంటలకు పుల్లల చెర్వువచ్చారు మంత్రిగారు బ్రాహ్మణులు మంత్రాలు ఉచ్చరించుచుండగా చిన్నకండ్లేరు ప్రాజెక్టుకు శంకుస్థాపన గావించారు తర్వాత శ్రీ పిడతల రంగారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పార్లమెంటు సభ్యులు శ్రీ బాలిరెడ్డిగారు జండా ప్రతిష్ఠాపన గావించారు. సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ హసన్ అలీగారు రిపోర్టు చదివారు ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాల్లో పూర్తవుతుందన్నారు.

మంత్రిగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు: "మన రాష్ట్రంలో బాదాపు 3/4 వంతు వెనుకబడివుంది శ్రేయోరాజ్యం స్థాపించుకోవాలంటే వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యమి

వింతగొల్పు విలువైన వస్తువులు
మూసాబిల్డింగ్ ఆబిడ్‌రోడ్ నందు
1959 ఫిబ్రవరి 15 తేది ఆదివారం
ఉ॥ 11-0 గం॥ బ్రహ్మాండమైన వేలం జరుగును
తప్పక చూడండి
క్యూరియోలు, పూర్వపువైనా మార్బుల్స్ బ్రాంజ్ విగ్రహము, ఇంగ్లీషు కాకరి, గ్లాస్ వేర్ ఇ. పి. వేర్ బరి- ఆభరణములు పర్షియన్, ఇంగ్లీషు తివాచీలు, చాందిలరీలు, రిఫ్రిజరేటర్లు, ఎలక్ట్రిక్ టేబిల్స్ పెడస్టల్ పంఖాలు, పెద్దపులులు, మరియు జింకలతలలు, వన్యమృగముల చర్మములు మొదలగునవి క్యూరియోకలెక్టర్ మరియు నవాబులచే సంపాదించబడినవి, మరియు హై క్లాస్ డ్రాయింగ్, డైనింగ్ పడకగది & ఆఫీసు ఫర్నిచర్ ఇతర అలంకరణ వస్తువులు గలవు
వస్తువులను ఫిబ్రవరి 14, 15 తేదీలలో చూచుకోవచ్చును
జె మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్ బ్రాంచి మూసా బిల్డింగ్,
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ 4849

శతమూలికాదిలేహ్యము
ఇది మిక్కిలి సారవంతమగు 100 మూలికలచేతను, ప్రశస్తమైన అభ్రక భస్మము మొదలగు 5 భస్మములతోడను తయారు చేయబడినది స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులను, సవాయి మేహపుండ్లను, ఎరుపు తెలుపు మచ్చలు, బగ్గెలు, వ్రణములు, స్త్రీల ఋతుశూలలు, నష్టసంతానము గర్భవిచ్ఛిత్తి అనగా 4వ మాసము మొదలు 8వ మాసమువరకూ గర్భముపోవుట నివారించి సంతానవతులుగా చేయును ఆశ పడులుకొనిన రోగులు దీనిని సేవించి పూర్ణారోగ్యములొంది బంగారు పతకములను, యోగ్యతాపత్రికలను ఇచ్చియున్నారు. దీనితో మా ఋతుశూలగజకేసరి కూడ సేవించిన స్త్రీల ఋతుశూల నివారించి సంతానవంతులుగ జేయును
లోహభస్మికసిందూరముతో తు॥ 40 రు 18
15 నయా పైసలు పంపినచో 1959 సం॥రం కేలండరు, ఇతర పూర్తి వివరములు ఉచితముగా పంపబడును.
శ్రీ భుజంగరావు వైద్యశాల,
శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ
హెడ్డాఫీసు - తాళ్లరేవు, తూర్పుగోదావరి

"దేశరక్షణలో ఎన్.సి.సి. ప్రముఖ పాత్ర వహించాలి"

కేడెట్ లసభలో దేశరక్షణమంత్రి శ్రీ వి. కృష్ణమీనన్ అభిభాషణ

(స్వ వి)

గుంటూరు, ఫిబ్రవరి 10

భారతదేశ రక్షణమంత్రి శ్రీ వి. కె. మీనన్ ఇటీవల ఇక్కడ ఎన్ సి సి. ఏ సి సి కేడెట్ల పెరేడులో మాట్లాడుతూ, దేశరక్షణలో వారు అవలంబించవలసిన పాత్రి ఎంతైనా ఉన్నదనీ, క్రమశిక్షణద్వారా వారు జాతి నడవడికే తీర్చి దిద్దగలరనీ, సామూహికంగా పనిచేసేతత్వం మరికొంతలైన పౌరులుగా తయారు కావటం-ఈ రెండింటివలన వారు ఎన్.సి.సి. సంస్థను బాగా పైకి తీసికొని రాగలరని అన్నారు.

ఎన్-సి-సి-పేరేడ్‌లో కేడెట్ల అభివందనాన్ని స్వీకరించిన అనంతరం, కేడెట్లనుద్దేశించి మాట్లాడుతూ, ఇంకనూ విరివిగా ఈసంస్థలో యువతీ యువకులుజేరి సంస్థను పటిష్టంచేయాలనీ ప్రజాస్వీకరం గనుక ఈ సంస్థపాధాన్యాన్ని గుర్తించగలిగితే ఈసంస్థ ఆఫీసర్లను గూడాపట్టయిచేయగల స్థితిలో ఉంటుందనీ అన్నారు

ఆపంతరం అచ్చట నుంచి మునిసిపల్ ఆఫీసులో బహిరంగ నాటక ప్రదర్శనశాలకు రక్షణ మంత్రి శంకుస్థాపన చేశారు.

మునిసిపల్ చైయిర్మన్ శ్రీ నడింపల్లి నరసింహారావు, మునిసిపల్ కమీషనరు శ్రీ బషీర్ అహమ్మద్, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కె వాగయ్య ప్రభృతులు రక్షణ మంత్రికి స్వాగతం చెప్పారు. అనంతరం చైర్మన్ రక్షణ మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

మంత్రి సమాధానం చెబుతూ, మునిసిపాలిటీ వారు సాంస్కృతిక కార్యకలాపాల్లో కృషిచేయనుండటం సంతసింపదగిన అంశమనీ, ప్రజా సహకారంతో అలాంటి పనులను ఎన్నింటినైనా జయప్రదంగా నిర్వహించవచ్చునని అన్నారు

శ్రీ కె వాగయ్య వందనసమర్పణతో సభ ముగిసినది

అనంతరం బార్ అసోసియేషనుకు వెళ్ళి అచ్చట వారి స్వాగత పత్రాన్ని స్వీకరించారు

...—

ఇండియా- యునైటెడ్ స్టేట్సుల మధ్య వాణిజ్య సంబంధాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఇండియా – యునైటెడ్ స్టేట్సుల మధ్య వ్యాపార సంబంధాల్ని పెంచడానికై మరొక అమెరికన్ వాణిజ్య ప్రతినిధివర్గం త్వరలో భారతదేశానికి రానున్నది ఈ ప్రతినిధివర్గం భారత వాణిజ్య వేత్తలతో సంప్రదించగలదు

గద్వాలలో కిర్సనాయిల్ ధర విపరీతంగా పెరిగిన వైనం

[మా వి]

గద్వాల, ఫిబ్ర 10

గద్వాలలో కొన్ని నెలలనుండి కిరసనాయిల్ ధర ఆశాశాన్ని అంటుతున్నది గంటకొకధర, మనిషికొకధరతో కిరసనాయిల్ వ్యాపారులు ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారు గద్వాలకు యెలెక్ట్రిసిటి వచ్చినందున ధనిక వర్గానికి స్థానిక రాజకీయ నాయకులకూ కిరసనాయిల్ అవసరంలేనందున యీ వ్యాపారులకు తమ దోపిడి అడ్డం లేకుండాపోయింది తీసుకున్న డబ్బాలకు బిల్లులు వేసియివ్వరు అలాగ అడిగేవాడని అంటే శాస్త్రెల్లగుడ్డలు పేపరుచదివేవాడు వెళ్ళి అడిగితే అసలుకే లేదంటున్నారు ఈదినం గద్వాలలో కిర్సనాయిలు డబ్బాఒకటికి పదిరూపాయలుమొదలుకొని యథాశక్తి పెరుగుదలతో అమ్మకంజరిగినది. నిన్న సోమవారం గద్వాలలో సంత పల్లెల నుండి చిల్లరవ్యాపారులు గద్వాలలో పదిరూపాయలకు కొంటే తమగ్రామాలలో యింతెంతకు గ్రామీణులకు వీరు సరఫరాచేసేది సులభంగానే వూహించుకోవచ్చు

ఈ వ్యాపారులనుమానిలేఖరి విచారించగా వారిచ్చిన సమాధాన మిది – "మాకు మొదటిమాదిరికోటా కంపెనీ నుండి రావటం లేదు. మా నౌకర్లు నగైరాల జీతాలు దుకాణాల కిరాయలు యివన్నీ యెవరు యిస్తారు? కిరసనాయిల్ పై కంట్రోలు లేదు కనుక మాఅమ్మకానికి అనుకూలంగా ధరలుపెట్టుకొని అమ్ముకుంటాము", ఇతరవర్గాలవ్యాపారు తెలుసుకుంటే రసీదులు అమ్మిన ధరకు అమ్మడంలేదనీ అకౌంట్లలో మామూలు కంపెనీ నిర్ణయించినధరలేవేసుకొంటారనితేలినది

ఈదినం మానిలేఖరి యీవిషయాల గురించి యేమి ఆలోచించారు? అని గద్వాల మండల కాంగ్రెస్ అధ్యక్షుని ప్రశ్నించగా "అవును చూడండి యెంత అన్యాయం? యటీవల తహశిల్దారు డిప్యూటీకలెక్టర్లతో చెప్పాము విచారిస్తామన్నారు కాల్ చెక్కుకంపెనీకి యిక్కడి లక్ష్మి ట్రేడింగు కంపెనీవారు చెలిగ్రాం కూడ యిచ్చారు విచారిస్తామని జవాబు వచ్చింది" అన్నారు మరివిచారణ యింతవరకు లేదే దినదినము యిలా పెరుగుతోంది కదా మీరోకడబ్బాతెప్పించి బిల్లుఇవ్వండి అని మానిలేఖరి అనగా బిల్లు లివ్వరండీ అన్నాడు

గద్వాలడిప్యూటీకలెక్టరు-మున్సిఫ్ మేజస్ట్రేటు, సేల్సుటాక్సు వగైరా అన్నిపనుల అధికారులూ వారి ఆఫీసులూ వుండే కేంద్రము అయినప్పటికీ, కంపెనీ ధర నిర్ణీతమైయున్న సంగతి తెలిసినప్పటికీ ప్రజలు చెప్పుకుంటున్నప్పటికీ అధికారులకు చీమ కట్టినట్లుగా కూడ లేదు॥ జాతరలో నెత్తిన తట్ట పెట్టుకొని పోలీలు బొరుగులవుండలూ తిరుగుతూ అమ్ముకునే ముసలమ్మలూ టీ కెటిల్ చేతబుచ్చుకొని వీధుల్లో తిరిగి అమ్ముకునే టీ సాహెబులైతంవరలకుండా అమ్మకం పన్నులు వసూలు చేస్తున్న గద్వాలలోని సేల్సుటాక్సుఅధికారులు యీ కిరసనాయిల్ విషయంలో యీ సమాధియోగం అవలంబించడంలోని ఆంతర్యమేమిటి?

.....

మంచిర్యాల సిమెంట్ వర్క్సు కార్మికుల డిమాండ్లు

మేనేజిమెంట్ వారి ఒప్పుకోలు

మంచిర్యాల, ఫిబ్ర 10

మంచిర్యాల సిమెంట్ వర్క్సులో పనిచేయుచున్న కంట్రాక్టర్ కార్మికులకు రోజుకు 1-6-0 యిస్తున్నారు తమకు జీతాలు సరిపోవుటలేదని కార్మికులు యూనియన్ ద్వారా యజమానులకు తెలియజేసినా వారు యింత వరకు పెడచెవిని పెట్టిరి

ఫిబ్రవరి ఒకటవ తేదీ కార్మికులందరు తక్కువ జీతాలకు నిరసనగా వేతనాలు తీసుకొనుట మానివేసినారు. దీ ఫలితముగా తెల్లవారి తేది 2-2-59 నాడు కంట్రాక్టర్స్ లోన్ లేబరర్సును పనిలోనికి రానివ్వలేదు ఇందుకు నిరసనగా వేరే కంట్రాక్టరు కార్మికులందరు నిరసనగా పనిలోనుండి బయటకు వచ్చినారు

కార్మికుల ఐక్యతకు గుత్తేదారులు మరియు మేనేజ్ మెంట్ భయపడి వెంటనే హరిడిమాండ్లను ఒప్పుకొనిరి

ఇంతవరకు కంట్రాక్టర్ కార్మికులకు యిచ్చుచున్న రోజుకూలి 1-6-0 స్థానములో రోజుకు 1-12-0 యిచ్చుటకు ఒడంబడికజరిగినది కంపెనీవారికి గుత్తేదారులుసప్లయిచేయుచున్న లోన్ లేబరర్సు విధానము రద్దు కాబడినది

కంపెని చిల్లరపనులు నిర్వహించుటకు మేనేజ్ మెంటువారే స్వయంగా క్యాజువల్ లేబరర్సును తీసుకొంటారు వీరికి రోజుకూలి 1-6-0 స్థానములో రోజుకు రు 2-29 నయా పైసలు యిచ్చుటకు నిర్ణయం జరిగినది

తేది 27-1-59 నుండి క్యాజువల్ లేబరర్సుకు కొత్తరేట్లుఅమలులోనికివస్తాయి

ఫీల్డులేబరర్సు కోడిఆపరేటివ్ సొసైటీల మహాసభలు

మార్చినెలలో జరుపుటకు ఆహ్వాన సంఘ నిర్ణయం

సర్సాపురం, ఫిబ్రవరి 10

ఇక్కడికి 5 మైళ్ళ దూరంలోనున్న పఖానేటివల్లి గ్రామంలో ఉభయ గోదావరి జిల్లాల ఫీల్డులేబరర్సుకోఆపరేటివ్ సొసైటీల కార్యకర్తల సమావేశం శాసన సభ్యులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు అధ్యక్షతను జరిగింది వ్యవసాయ పనివాండ్ల పరపతి సంఘాల సభ్యుల యొక్క కష్ట నిష్ఠురాలను పరిశుద్ధ దృష్టికి తెస్తూ వారిని ఆదుకొనుటకు, ఉభయ గోదావరి జిల్లాల సొసైటీల యూనియన్‌ను స్థాపించి కృషి చేయుటకు నిర్ణయించింది అందుకు గాను మార్చినెలలో రాజోలు తాలూకా మల్కిపురంలో మహాసభలు నిర్వహించుటకును, సదరు సభలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిని, మంత్రి శ్రీ సంజీవయ్యను ఆహ్వానించుటకు తీర్మానించిరి ఆమహాసభల సక్రమ నిర్వహణకు ఒకఆహ్వాన కమిటి శ్రీ రుద్రరాజు రామలింగరాజు (ఎం ఎల్ సి) అధ్యక్షతను ఏర్పడెను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెస్ కమిటి సభ్యులు శ్రీ జి కృపాలినీ కార్యదర్శిగాఎన్నుకొనబడిరి శ్రీ డేనియల్ స్మిత్ – సరస్వతి రావు, జి మహాలక్ష్మి - జాషువా వగైరాలతో కూడిన ఆహ్వాన కమిటి ఏర్పడెను

.....

జగన్నాథ దేవాలయంలో సర్వులకు ప్రవేశం

దేవాలయఅధికారుల నిర్ణయం

పూరి, ఫిబ్రవరి 10

పూరిలోని జగన్నాథుని దర్శనము దేవాలయ ప్రవేశ భాగ్యాన్ని జన్మతః హిందువులైనవారికి లేకహిందూ మతావలంబకులకు మాత్రమే కాక భారతీయులకు భారతీయేతరులకు గూడా కల్గిస్తూ ఆలయ అధికారులు నిర్ణయాన్ని తీసుకొన్నారు ఈ దేవాలయ ఆనువంశిక సూపరింటెండెంటు పూరి రాజా అగు గజపతి వీరకిశోర్ దేవ్ - ఈ విషయాన్ని వెల్లడి చేశారు. 12 వ శతాబ్దంలో నిర్మింపబడిన ఈ దేవాలయంలో ఇప్పటివరకు జన్మతః హిందువులైనవారికే ప్రవేశంఉండేది.

—

సహకార ఉద్యమాన్ని వ్యాప్తిలోకి తేవాలి

రైతులకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సలహా

అబల్‌పూర్, ఫిబ్ర 10

ప్రతి గ్రామంలోను సహకార సంస్థల ఏర్పాటు చేసుకొని వ్యవసాయ ఉత్పత్తుల పెంచాలని వ్యవసాయంలో మాతన విధానాల ప్రవేశ పెట్టాలని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కె ఎన్ కట్జూ కోరారు

అబల్‌పూర్ డివిజన్ సహకార సంస్థల కన్వెన్షన్‌లో వీరు ప్రసంగించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ బాధ్యతను సహకార సంస్థలు తీసుకొని ఈవ్యాపారంలో మధ్యవర్తుల నిర్మూలించాలని ఇవి రైతులకు వ్యవసాయపరికరాలను విత్తనాలు ఎరువులు గూడా సరఫరాచేయవచ్చునని సలహా ఇచ్చారు కట్జూ

—

ఇండోనీషియాకు యునైటెడ్ స్టేట్సు ఆయుధాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 10

ఇండోనీషియాకు యునైటెడ్ స్టేట్సు విక్రయించదలచిన ఆయుధ సామగ్రిలో చిన్నతరహా ఆయుధాలు పెట్రోలులో నడుపబడు శకటాలు కలవని స్టేట్ డిపార్టుమెంట్ వేడు ప్రకటించినది

ఇండోనీషియా సైన్యానికి అవసరమైన రైఫిళ్ళు పిస్తోళ్లు, లారీలు జీపులు కమ్యూనికేషన్స్‌కుఅవసరమైన ఇతర సామగ్రిని - యునైటెడ్ స్టేట్సు సరఫరా చేస్తున్నది ఇండోనీషియా ఆంతరంగిక భద్రత వ్యాయమయిన విధంగా స్వదేశ రక్షణకు ఈ ఆయుధాలు ఉపయోగింపబడగలవు వీని ఖరీదు డాలర్లు లేక ఇండోనీషియా రూపాయలలో చెల్లింపబడుతుంది

—

బీహార్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

గయ, ఫిబ్రవరి 9

నవాడా నియోజకవర్గము నుండి బీహార్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీమంజూర్ అహ్మద్ గెలుపొందారు. జనసంఘ ప్రజాసోషలిస్టుఅభ్యర్థిని ఓడిపోయారు లోహియా సోషలిస్టు పార్టి అభ్యర్థి డిపాజిట్‌ను కోల్పోయాడు.

పరిశ్రమలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ 4412

హైదరాబాదు, ఫిబ్రవరి 10

60 రేట్లు పల్లా ఒక్కంటికి

కొడ్డుబియ్యం	52 8-0 59-0 0
సెంబర్లు కొ॥	54-0-0 55-0-0
పాంబర్లు పా॥	65-0-0 68-0-0
కొత్తపాంబార్లు	57-0-0 61-0-0
కూళలు	86-0-0 47-0-0
వరంగల్ పాం॥ పా॥	69-0-0 74 0-0
కందులుపెద్దవి కొ॥	68-0-0 70-0-0
కందులుచిన్నవి కొ॥	60-0-0 68-0-0
మినుములు	55-0-0 58-0-0
పెసగలు కొ॥	67-0-0 68-0-0
తెల్లం	44-0-0 54-0-0
పెసర్లు కొ॥	56-0-0 62-0-0
కెల్లకొన్నలు	48-0-0 45-0-0
పచ్చకొన్నలు	86-8-0 87-8-0
మెరపకాయలు	180-0-0 211-0 0
పసుపు	55-0-0 64-0-0
పుల్లిగడ్డ కొ॥	10-0-0 21-0-0
చింతపండు కొ॥	65-0-0 77-0-0
తెల్ల పులవలు	85-0-0 86-0-0
తెల్లనువ్వులు	85-0-0 95-0-0
పద్దలు	44-0-0 45-0-0
బోధన్ చెక్కర(వ॥18)	
పెద్ద కందిపప్పు	92-0-0 93-0-0
దిన్న కందిపప్పు	85-0-0 86-0-0
పెసగపప్పు	86-0-0 87-0-0
పెసరపప్పు	85-0-0 90-0-0
మినుపపప్పు	78-0-0 80-0-0
లంకపిండి	78-0-0 79-0-0
అముదాలు	60-10-0 62-0-0
యెర్రనువ్వులు	88-0-0 81-0-0
యెర్రబొబ్బర్లు	52-0-0 51-0-0
12 శేర్ల	
అల్లం	7-8-0 7-0-0
కొత్తయెల్లిగడ్డ	5-0-0 6-8-0
పల్కునూనె	16 4-0
ఆలుగడ్డలు	4 0-0 4-4-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును టెలిఫోనుతో వచ్చును

ప్రేమకలహంలో లంబాడావాని హత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ప్రేమకలహంలో ఒక లంబాడా స్త్రీ భర్తను ఆమె ప్రియుడు గత గురువారంనాడు జహీరాబాదు తాలూకా గోవిందపురం గ్రామంలో హత్య చేశాడు

దొరయ్య అనే లంబాడావానికి గుండయ్య అనే మరో లంబాడావాని భార్యతో అక్రమ సంబంధం ఉన్నదట గుండయ్య తమమధ్య అడ్డుగా ఉన్నాడని భావించి దొరయ్య అతని తలపై యినుపకడ్డీతో కొట్టి హత్య చేశాడు అతరువాత దొరయ్య, గుండయ్య భార్య మరో గ్రామానికి వెళ్ళిపోయారు వారి అరెస్టుకై పోలీసులు గాలిస్తున్నారు [ఎ-ఎన్-ఎస్]

.....

పట్టాలు తప్పిన గూడ్సుబండి

బెల్లంపల్లివద్ద సంఘటన

హైదరాబాద్, ఫిబ్ర 10

బెల్లంపల్లి నుండి కాజీపేటకు గ్రాండ్ ట్రంక్ రూట్‌లో వెడుతున్న ఒక గూడ్సుబండి ఇంజను బిడు వేగన్లు బెల్లంపల్లి రైల్వేస్టేషన్ దగ్గర నిన్న మధ్యాహ్నం పట్టాలు తప్పినవి

అయితే ఎవరూ గాయపడలేదు- మార్గం కొంత చెడిపోయింది ప్రక్కలైనుద్వారా గతరాత్రి సరాసరి రాకపోకలు ప్రవేశపెట్ట బడినవి

ఫలితంగా గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్ వాల్గు గంటలపాటు నిలిచిపోయినవి

ఫిబ్రవరి 13 తేదీ సా॥ 2-0 గం॥ నుండి
మహోజ్వలమైన విడుదల
పవిత్రమైన పురాణము చిత్రరూపాన తెరపైకి తేబడుచున్నది. ప్రతి భారతీయుడు చూచి ఆనందించవలసిన చిత్రము
ఎమ్. ఏ. వి. పిక్చర్స్
"సంపూర్ణ రామాయణం"
(తెలుగు)

నటీనటులు పద్మిని, ఎన్ టి రామారావు, శివాజీగణేశన్, జి వరలక్ష్మి ఎమ్ ఎన్ రాజమ్, నాగయ్య, సంధ్య, కన్నాంబ,
దర్శకత్వం కె సోము నిర్మాత ఎమ్ ఎ వేణు.
ఒకే పర్యాయము:
దీపక్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.
3 ఆటలు 2-0, 5-30, 9-15 గం॥
(ఛమ్రియా విడుదల)
(Trupix)

అద్భుతమైన 4 వ సంయుక్త వారము
అత్యుత్తమ సంగీతమయ చిత్రము.
విజయా ప్రొడక్షన్సు
అప్పుచేసి పప్పుకూడు
[తెలుగు]



డా॥ ఎన్ టి. రామారావు, జమున, జగ్గయ్య. సావిత్రి, ఎస్. వి రంగారావు, సి ఎస్. ఆర్, శివరావు, రేలంగి, గిరిజ, ఇ వి సరోజ గేవాకలర్ నృత్యములు.
సాగర్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్. మార్కండేయ వరంగల్.
సాగర్ టాకీసులో ఫిబ్రవరి 15 తేదీ వరకు ప్రతిరోజు 2-30 గం॥ మ్యాటినీ
(Trupix) (విజయ విడుదల)

12 వ సంయుక్త వారము
మీనాక్షి ఏమిటండిదంతా?
కైలాసం ఏంలేదండి ఉన్నది ఒక్కగది ఇద్దరు మనుషులు అందులో ఒక మగ, ఒక ఆడ! మనలో మనకేం పట్టింపులు లేకపోయినా, లోకంఉంది కదండి అందుకని అడ్డుకట్టి పార్టిషన్ చేస్తున్నా

అన్నపూర్ణా వారి
మాంగల్యబలం
డా॥ సావిత్రి, రాజసులోచన, కన్నాంబ, సూర్యకాంతం, నాగేశ్వరరావు, రంగారావు రేలంగి రమణారెడ్డి
ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్. రామా వరంగల్.
ఆటల సమయాలు 6-30, 9-30 గం॥
(Trupix) నవయుగ రిలీజ్

మంచి పైపూతగల
శ్రేష్ఠమైన కుమి
గరుకు కాగితములు
నేడు మార్కెట్‌లో దొరికే గరుకు కాగితములలో ఎక్కువ రకములను కుమి మీకు అందజేస్తున్నారు అంతకంటే కూడా మీ అవసరాలకు సరిగా కావలసిన అత్యుత్తమమైన గరుకు కాగితములను అందజేస్తున్నారు కుమి గరుకు కాగితముల విశ్వసనీయత కలిగిన శ్రేష్ఠతను వాటి పతనుదాదులే ప్రయోగించి ధృవపరుస్తున్నారు



నేడు భారీ పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమలు కూడా కుమి గరుకు కాగితములతో అతి త్వరగా ఉత్తమ తరగతి వస్తువులను తయారుచేస్తున్నారు.
కాబట్టి, కుమి గరుకు కాగితములనే వాడడము లాభదాయకము.
ప్రత్యేకమైనవన్నీ నేడు ఎలక్ట్రోస్టాటిక్ విధానంలో తయారౌతున్నాయి.
ఫ్లింట్ (ఇసుక), గార్నెట్, ఎమరీ, విలాక్సైట్, సిలికాన్, కార్బైడ్, రోల్సు, బెల్టులు, డిస్కులు, రీముస్టాకులు, కాగితాలలో, గుడ్డలలో, రెండూ చేరినవాటిలో వగైరా మరియు సిలికాన్ కార్బైడ్ వాటర్ ప్రూఫ్ అబ్రేసివ్ పేపర్.
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు స్వాస్తిక్ హౌస్, 108, ఆర్మీనియన్ వీధి.
టెలిఫోను: 2941 (4 లైనులు)
కార్ఖానా తిరువత్తియూరు, మద్రాసు.

ప్రభుత్వోపాధ్యాయ సంఘం వార్షిక మహాసభలు

[మా ప్రత్యేక విలేఖరి]

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘం వార్షిక మహాసభలు ఫిబ్రవరి 8వ తేదీరాత్రి హైదరాబాదు వివేకవర్ధని కళాశాలలో విజయవంతంగా ముగిశాయి (ముఖ్యాంశాలను యిదివరకే యిచ్చాం. ఆ విషయమై మిగిలిన వివరాలిక్కడ యిస్తున్నాం) సుప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్త, విద్యావేత్త డాక్టరు వి-కె-ఆర్-వి-రావు అధ్యక్షత ప్రధానముగ మహాసభలకు అత్యంత శోభను గూర్చుటయేకాక, అన్నివైపుల కార్యక్రమములు ఉన్నత స్థాయిని నిర్వహింపబడినవి మహాసభలను ప్రారంభించిన హోం మంత్రి శ్రీ కె-వి- రంగారెడ్డి ఉపాధ్యాయుల పరిస్థితుల్ని బాగుపరచడానికి, తెలంగాణా ఉద్యోగుల కిచ్చిన రక్షణలను అమలు పరుపడానికి ఇచ్చిన హామీ ప్రత్యేకముగ పేర్కొనదగ్గది విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యస్-రాంలాల్ కడపటి సమావేశమున కర్యక్షత వహించి ఉపాధ్యాయ సంఘపు నిర్మాణాత్మక కృషిని అభినందించుట, యూనియన్ శ్రీ వి. వి. రావువాచారి వాయకత్వమున నిర్వి రామముగ విద్యార్థియిని పెంపొందించుటకు ఉపాధ్యాయుల స్థితిగతులనుఅభివృద్ధిచేయు కార్యక్రమాలపుల గుర్తింపుగ పరిగణింపదగ్గది. ఈమహాసభలలో కార్యక్రమాల సక్రమ నిర్వహణ, డెలిగేట్ల అపూర్వ సహకారక్రమశిక్షణలు ప్రశంసనీయమైనవి. శివరాత్రి వడిరాత్రివరకు, ఆహారచింతను కూడా మాని, అధికార శీర్షాసనమును సక్రమముగ ఆమోదించుట యందు వారి దృఢసంకల్పము, పట్టుదల ద్యోతక మవుతున్నాయి పే కమిటి సిఫారసుల అసంతృప్తి ధాయ సమావేశమైన హైదరాబాదు మహాసభలు గత సంవత్సరపు వరంగల్లు సమావేశము తర్వాత మరియొక మారు తెలంగాణా ఉపాధ్యాయుల సంఘటిత శక్తి కార్యదక్షతలను ప్రస్ఫుటంగా ప్రకాశింప చేస్తున్నవి.

అధ్యక్షోపన్యాసంలో డాక్టరు వి-కె-ఆర్-వి- రావు, దేశంలో భావసమైక్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల ప్రముఖ పాత్రను గురించి ఉద్ఘాటించారు. మన్నాడు జరిగిన విద్యాస్థాయి చర్చాగోష్ఠి కాయన అధ్యక్షత వహిస్తూ దేశరక్షణపై చేయుచున్న వ్యయ మెంత అవసరమో విద్యారంగంలోకూడ అంత అవసరం అని నేడు గుర్తింపబడక పోవుట శోచనీయమని విమర్శించారు. మొదటి తరగతి అయుధములకై వెచ్చించుట ఎంత అవసరమో, మొదటి శ్రేణి విద్యార్థులకై ఖర్చు చేయుట అంత అవశ్యకమని ఉదాహరించారు. గడచిన 11 సంవత్సరాలలో విద్యార్థులపై పగటుఖర్చు ఎంత అయినదో లెక్కలు తయారుచేయవలసినదని ఉపాధ్యాయ సంఘమునకు డాక్టరు రావు సలహా యిచ్చారు ప్రజాస్వామ్యాభి వృద్ధికి కొలతబద్ధ విద్యాభివృద్ధి కాబట్టి, ప్రభుత్వము ప్రాథమికోపాధ్యాయుల సంక్షేమమునట్ల ప్రత్యేక శ్రద్ధ వహింపవలెననియు, ఉపన్యాస వేదికలపై ఉపాధ్యాయులపట్ల నోటిమాటలతో సానుభూతిని ప్రకటించేముందు, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఒక సంవత్సరము బోధించి, ఉపన్యసింపవలెనని హిత వొసంగిరి విద్యార్థాయిని పెంపొందించేయత్నము లన్నియు రాజకీయ దృక్పథముద్వారా కుంటువడుచున్న వనియు, ముఖ్యముగ మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములలో గతదశాబ్దమునుండి ఉద్యోగుల నియామకం, ప్రమోషన్లు కేవలం పాఠశాలపైఖరితో. యెట్టి నిబంధనలు పాటింపబడక జర్గుచుండుటను నిశితంగా విమర్శించారు బేసిక్ విద్యావిధానము కేవలం గ్రామీణ ప్రాంతాలలోనే ప్రవేశపెట్టబడడం, యూనివర్సిటీ దశలో ఇంగ్లీషు ద్వారా బోధనలను గర్హిస్తూ డాక్టరు వి- కె- ఆర్ - వి- రావు, మనము గాంధీజీ స్థాయినుండి క్రమేణ దిగజారుచున్నామనియు విద్యావిషయాలు రాజకీయ వేత్తలచేగాక ఉపాధ్యాయుల చేత నిర్ణయింప బడితేనేగాని, మన దేశభావికి, ప్రజాస్వామ్యానికి మోక్షం లేదని స్పష్టం చేశారు.

లక్షరూపాయలు గెలుచుటకు 188 అవకాశములుగలవు

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క ఒక రూపాయి టికెట్లు కొన్ని కొనండి

టికెట్లు అమ్ముడబంట్లకు మొత్తము విలువ రు 15 000 గల బహుమతులు మరియు అదనముగా మంచి కమీషను దొరుకును.

టికెట్లు స్థానిక ఏజంట్లనుండి లేక రాఫిల్ కమిటి కార్యాలయం, స్టోన్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4 నుండి లభించును.

ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటి కార్యాలయము నుండి లేక - ముఖ్య కేంద్రములలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీల నుండి, ఆంధ్ర బ్యాంకులు మరియు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ చిత్తూర్ నుండి పొందవచ్చును.

(Saba)

టెండరు నోటీసు

మా షక్కర్ నగర్ ఫ్యాక్టరీలోగల సుమారు 50,000 ఉపయోగింపబడిన గోనెసంచులు వివిధ సైజులలోగలవాటిని కొనుటకుగాను రు. 1,000/- డిపాజిట్ పైకము చెల్లించి రసీదుతో సీల్డు టెండర్లు 19-2-1959 వరకు అందునట్లు పంపవలెను.

సంబంధించిన కొనుగోలుదారులు కొటేషనులు పంపుటకు పూర్వము షక్కర్ నగర్ వద్ద గోనె సంచులను తనిఖీ చేసుకోవచ్చును.

పోస్టు బాక్స్ నెం. 117
హైదరాబాదు-డ. (1)

పర్చేజి డిపార్టుమెంట్,
ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ.



ఉషా కుట్టుమిషనులు

నగదు లేక వాయిదా పద్ధతులపై పొందవచ్చును.

నవీన ఆకర్షణీయ సులభమైన, వాయిదాపద్ధతులలో ప్రవేశపెట్టబడినవి.

తయారు చేయువారు · ది తైజ్ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్- కలకత్తా

డిస్ట్రిబ్యూటర్స్:-

నథూలాల్ జీ

గన్‌ఫౌండ్రి హైదరాబాద్, (A. A) ఫోన్ 5118.	రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్ 8415	మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

రేపు సా॥ 3-30 నుండి విడుదల.

యువతీయువకుల ధైర్యసాహసముల చిత్రించిన అతి విచిత్రమైన చిత్రము.

నవకేతన్ వారి

* కాలాపాని *

తా॥ దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, ఆగ.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా. సంగీతం: ఎస్. డి. బర్మన్.

రాయల్ హైదరాబాద్. & లిబర్టి హైదరాబాద్.

శ్రీ సినికార్పొరేషన్ విడుదల.

(Trupix)

లేఖావళి

ఓటర్ల జాబితానమోదులో అవకతవకలు

ఆర్యా !

ప్రజాపాతినిధ్యచట్టం క్రింద ప్రతి సంవత్సరం ఓటర్లజాబితాలు తయారు చేయాలి. ప్రతియేడూ అవసరమయిన సవరణలు, తగ్గింపులు, అదనపు పేర్లు నమోదు చేయాల్సి వుంది. ఈ జాబితాలను తయారుచేయడానికి రెవిన్యూ అధికారులైన పట్వారీ, రెవెన్యూ ఇన్స్పెక్టరు, తహశీల్దారు డిప్యూటీ కలెక్టరుగార్లకు యీపని అప్పగించబడింది తహశీల్దార్లకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లుగా హోదా కల్పించారు ఈ ఉద్యోగులు ఈ జాబితాలకు తుది స్వరూపమిచ్చేముందు ప్రతి గ్రామములోను, వారి కార్యాలయాల నోటీసు బోర్డులపైన ప్రజల పరిశీలనకు ప్రకటించవలసివుంది. దాంతోపాటు ఎన్నికల కమీషన్‌చే గుర్తించబడిన రాజకీయ పార్టీలకు రెండేసి కాపీలచొప్పున ఉచితంగా సప్లయిచేసి తద్వారా ఆ పార్టీల సూచనలనుకూడా తీసుకోవలసి వుంది.

కాని ఎన్నికల ఉద్యోగులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి అవసరమయిన కనీస తర్ఫీదు కూడా పొంది వుండలేదు. తత్ఫలితంగా గ్రామాలలో చిత్తుజాబితాలు సక్రమంగా తయారు చేయకపోవడం, వాటిని ప్రజల నోటీసుకు వచ్చేట్టుగా ప్రకటించకపోవడం, కనీసం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు కార్యాలయంలో అవి ప్రజల దృష్టిలో వుండేట్లు పెట్టకపోవడం రాజకీయ పార్టీలకు సకాలంలో అందించక పోవడం జరుగుతున్నది. గ్రామాల్లో అనేకమంది పేర్లు తప్పుగా వ్రాయబడ్డాయి. 21 సంవత్సరాలు దాటిన వ్యక్తులపేర్లు అనేకం వదిలివేయబడ్డాయి. రాజకీయ పార్టీలు, ఆయావ్యక్తులు తమపేర్లుసవరించుమని లేక అదనంగా చేర్చుమని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను కోరినప్పుడు వారికి తగిన శిక్షణా పరిజ్ఞానము లేనందున అవి తిరస్కరించబడుతున్నాయి.

ఖమ్మం జిల్లాలో పైకారణాలవల్ల ఓటర్లజాబితాలు అనేక తప్పుడుతడకలతోను, అర్హులయిన అనేక వేలమంది వ్యక్తులను ఓటర్లుగా నమోదు చేయకుండాను పూర్తిచేయబడ్డాయి కావున యీ జాబితాలను తిరిగి గ్రామాలలో ప్రకటింపజేసి అవసరమయిన మార్పులు, కూర్పులుచేసి తుదిస్వరూప మివ్వాలని ప్రజలు కోరుతున్నారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు, ఎలక్షన్ కమీషన్ వారు యీ పరిస్థితిని దృష్టియందుంచుకొని తక్షణమే పైవిధంగా ఆర్డర్లుపంపుతారని, ఇచ్చటి ఉద్యోగులకు సరి అయిన శిక్షణ యిప్పిస్తారని కోరుతున్నాను

ఇట్లు
ఖమ్మం మెట్టు 10-2-59 } జి రాఘవయ్య

అఖిలభారత సహకార సెంట్రల్ భూమితనఖా బ్యాంక్ మహాసభ ఫిబ్రవరి 14వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు జాబిలీ హాలులో జరుగుతుంది కేంద్ర మంత్రి శ్రీ కొజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు శ్రీ వైకుంఠలాల్ మెహతా అధ్యక్షత వహిస్తారు

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

1-4-1959 నుండి 3 సంవత్సరములకొరకు డోర్నకల్ రైల్వే కాలనీ కన్సర్ వెన్సీ కంటాక్టుల కొరకు డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాదువారు సీల్డు టెండరు కోరుచున్నారు

2. టెండరుదారు రు. 500/- (ఐదువందల రూపాయలు) రైల్వే డివిజనల్ పే మాస్టర్, సికింద్రాబాద్ వారికి చెల్లించి రసీదుపొంది అట్టి రసీదును మరియు ఇన్‌కంటాక్సు క్లియరన్స్ సర్టిఫికెట్లను టెండరు వెంట జతపరచవలెను.

3 టెండర్లు 25-2-1959 తేది మధ్యాహ్నం 13-0 గం॥ తీసుకొని అదేరోజు సాయంత్రం 15-0 గం॥ తెరువబడును.

4 పూర్తి సమాచారము మరియు టైపుచేయబడిన టెండరు ఫారమును అకౌంట్స్ సెక్షన్ డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు, సికింద్రాబాద్ వారికి ఫారమునకు రు 1/- చెల్లించేయెడల ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయము 10-0 గం॥ నుండి 13 గం॥ మరియు శనివారము రోజు 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు పొందవచ్చును

ఆధ్యాత్మిక వైజ్ఞానిక సౌందర్య సమష్టియే సంస్కృతి

రామకృష్ణ పరమహంస 124వ జయంతిసభలో ప్రసంగాలు

[మా విలేఖరి]

గద్వాల, ఫిబ్ర 10

శ్రీరామకృష్ణ ఆయుర్వేద ఆశ్రమం పక్షాన శ్రీ రామకృష్ణ పరమహంస 124వ జన్మదినోత్సవ కార్యక్రమాలుకాశిల్దారు శ్రీ వి-వేంకటరామారావు అధ్యక్షతన గత ఆదివారంనాడు జరిగినవి కర్నూలు ఉస్మానియా కళాశాల ఆంధ్ర అధ్యాపకులు శ్రీ బి- వెంకోబరావు గద్వాల సంస్కృత పండితులు శ్రీమాన్ నంద్యాల అనంతరాఘవాచార్యులు ఉపన్యసించారు

శ్రీ చెన్నకృష్ణ ప్రార్థనతో శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి పరిచయ ప్రసంగంతో సభ ప్రారంభమైంది

శ్రీ బి- వెంకోబరావు శ్రీ రామకృష్ణ పరమహంస జీవితము- సందేశములు అన్న విషయమును గురించి మాట్లాడుతూ "రాజకీయ అశాంతరాలూ కల్లోలాలూ ఉప్పెనల మాదిరి ఘటించినపుడల్లా దేశమూ సంఘమూ పతనము కాకుండా సంరక్షింప బడుటకు కొందరు మహావ్యక్తులు జన్మిస్తుంటారు- వారి జీవితములలో వారి బాల్యదశలు కానీ యింకే యితరములు కాని చూస్తే సామాన్యులుగానో, అవివేకులుగానో ఉన్నారు లుగానో లోకానికి కనిపించినా వారిలోని అనంతశక్తి పరిపక్వమై ఆశ్చర్యకరమయిన పనులుచేసినారు అట్టి వారందరిలోనూ నేటివరకు భారత మాతృగర్భమున జన్మించిన మహామహులలో శ్రీ రామకృష్ణ పరమహంసకు ఒక ప్రత్యేకవిశిష్టస్థానమున్నది"అన్నారు-

ఉడిగిపోవుచున్న భారత సంస్కృతికి జీవముపోసి రక్షించడమే కాక మానవాకృతిని కలిగించిన వారు శ్రీ రామకృష్ణుడే అని ఆయన చెప్పారు ఇంగ్లీషులోని కల్చర్ అన్న పదానికి సమానార్థకముగా సంస్కృతి అన్నపదాన్ని వాడుతున్నాము. కాని అది సరిఅయినదికాదు మాధ్యూ అర్నల్డు అనే ఆంగ్ల వైజ్ఞానిక వేత్త మాధుర్యము, తేజస్సుల సమష్టి స్వరూపము సంస్కృతి అని నిర్వచించినారు భారతీయ వాఙ్మయాన్ని విశ్వాసమూ గౌరవతల దృక్కోణముల నుండి అవళోకించినచో ఆధ్యాత్మికతత్వమూ, వైజ్ఞానిక పరిణతి, సౌందర్య దృక్పథముల సముదాయముల మొత్తమునకు సంస్కృతి అని చెప్పుకొనవచ్చును అని శ్రీ వెంకోబరావు నిర్వచించారు

భారతదేశంలో బహ్మసమాజము మతబోధ చెరిగి భారతీయ తత్వపు అస్తిత్వమే అనుమానాస్పదమగు స్థితిలో శ్రీరామకృష్ణుడు జన్మించాడు జన్మతః ఆయన శాక్తేయుడు దేవుడిని చూపించుతాను అనికేవల ధీసంపన్నుడైన నరేంద్రుని ఒప్పించి, నమ్మించి, అంగీకరింపచేసి తనకుశిష్యుని గావించుకొని వివేకానందుని గావించినాడు. శ్రీ కేశవ చంద్రసేనుడు, శ్రీరవీంద్రనాథ టాగూరులాంటి బహ్మసమాజికులనుసైతం తన దర్శన ప్రసంగముల ద్వారా చలింప చేసినాడు

భారతీయతత్వ రహస్యాలను కనుగొనాలంటె పట్టిమాటల క్రమశిక్షణా నినాదములుకాక ధీక్రమశిక్షణను అలవర్చుకొనవలయును అని ఆయన వివరించారు

శ్రీమాన్ నంద్యాల అనంతరాఘవాచార్యులు "పరమహంసోపనిషత్తు" అను అంశంపై ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీ వి వేంకటరామారావు తమ ప్రసంగంలో "చరిత్రలో అనాదినుండికూడ సత్యమును పరిశోధించి గ్రహించుటలో పశ్చిమదేశాల తాత్వికులూ ప్రాగ్దేశ తాత్వికులూ అనంతమైన కృషి, తపస్సు చేసినారనీ, అయితే వీరుభయులు అవలంబించిన మార్గములుమాత్రము భిన్నములనీ వివరించారు

రాజారాం మోహనరాయలు- దయానంద సరస్వతులమధ్యకాలంలో రామకృష్ణ పరమహంస మన దేశంలో జన్మించినాడు ఒక్కొక్క మొక్కను ఒక క్రిమిని, ఒకజీవాణువును, గ్రహించి తీవ్రతరంగా పాశ్చాత్యులు చేసిన పరిశోధన కూడతవస్సు అనవలసిందే- మన దేశపు తత్వ పరిశోధన అంతర్ముఖత్వం పట్టింది సాధన ద్వారా, మనోనిగ్రహాదివిధానాలద్వారా మనవారు కనుగొన్నారు, రామకృష్ణునిదృష్టిలో శక్తి- మాయ అనేవి ఒకటే అని ఆయనన్నారు. సంఘ పునరుజ్జీవనానికి అనుగుణ్యంగా శ్రీ రామకృష్ణుడు ప్రవచించినాడనీ నేటి వరకు ఒకే సత్యాన్ని మహాత్ములైనవారు ఒక్కొక విధంగా నిర్వచించినారంటే వారి కాలపరిస్థితులను అవగాహనచేసుకొనే అవిధంగా బోధించినారనీ ఆయనన్నారు. ఈ నాడు ఆధ్యాత్మిక- భౌతిక వాదముల సమన్వయం జరగాలి, ఆ సమైక్యతసిద్ధిస్తేనే విశ్వకళ్యాణ ప్రాప్తి అని శ్రీ వేంకటరామారావు హెచ్చరించారు

కార్యదర్శి డాక్టరు కె. ప్రభాకరవర్ధన్ అభినందనాలతో సమావేశం ముగిసినది.

.....

రైఫిల్ షూటింగ్ వార్షిక పోటీలు

శ్రీమతి తిమ్మయ్యచే ఒహుమతుల పంపకం

హైదరాబాద్, ఫిబ్ర 10

ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ ఆసిఫ్ నగర్‌లోని మిలిటరీ రైఫిల్ రేంజివద్ద ఏర్పాటుచేసిన వార్షిక రైఫిల్ షూటింగ్ ఫైనల్ పోటీలకు అధ్యక్షత వహిస్తూ భారత సైనిక ప్రధానాధికారి జనరల్ తిమ్మయ్య సైనికుడు మంచి షికారీఅయి ఉండాలని అన్నారు వేట అనేది ఒకవ్యాయామ క్రీడ దీనికి సైన్యంలోగూడా స్థానం కలదు అని శ్రీ తిమ్మయ్య వివరించారు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటి మేయర్ గులామ్ అహ్మద్ ఖాన్‌లోని జనరల్ తిమ్మయ్యకు స్వాగతం చెప్పారు. షికార్ క్లబ్ కార్యదర్శి ఎస్- ఎమ్- మిర్జా నివేదికను చదివారు-

పోటీలందు గెలుపొందిన వారికి శ్రీమతి తిమ్మయ్య బహుమతుల పంచిపెట్టినది నవాల్ ఖుస్రూయార్ జంగ్ అభివందనాల సమర్పించారు

ఇ-ఎమ్-ఇ సెంటర్‌కు చెందిన సుబేదార్ జగ్‌మల్‌సింగ్‌కు ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్ షీల్డు దొరికినది

.....

కార్మికులకు పరిశ్రమల నిర్వహణలో భాగస్వామ్యం

ఐ-ఎన్-టి-యు-సి- వార్షిక మహాసభలో అభ్యర్థన

జీవన్ రామ్‌నగర్, ఫిబ్ర 10

ఇక్కడ జరిగిన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభలందు పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యాన్ని. మూడవ పంచవర్ష ప్రణాళికను, ఆహార ధాన్యాల ధరలు అధికంగా పెరుగడాన్ని గూర్చి తీర్మానాలు చేయబడినవి

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించాలని పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యాన్ని ఇవ్వాలని అభ్యర్థించినది

కార్మిక వివాదాలలో రాజీ సంప్రదింపులు విఫలమైనచో మధ్యవర్తిత్వ పరిష్కారమార్గాన్ని అనుసరించడమే ఉత్తమమని అభ్యర్థించినది .

ఆయుర్వేద ఉత్పత్తులకు ప్రమాణాల ఏర్పరచాలి

బొంబాయిఉపమంత్రి ఎన్- ఎన్. కైలాస్ వివరణ

నాసిక్, ఫిబ్రవరి 9

ఆయుర్వేద వైద్య విధానాన్ని అధిక ప్రాచుర్యంలోనికి తీసుకొనివెళ్లడానికి ఆయుర్వేద ఔషధముల ఉత్పత్తులకు ప్రమాణాల ఏర్పరచాలని బొంబాయి ప్రభుత్వఆరోగ్యఉపమంత్రి డాక్టర్ ఎన్ ఎన్. కైలాస్ ఇక్కడ పేర్కొన్నారు.

ఆయుర్వేద సేవా సంఘం వార్షిక కార్యక్రమానికి అధ్యక్షతవహిస్తూ పై విధంగా అన్నారు వీరు. ప్రభుత్వము ఆయుర్వేద వైద్యవిధానాన్ని ప్రోత్సహించుతున్నది. అందుకొరకే ఆయుర్వేదానికై ప్రత్యేక డైరెక్టర్‌ను వేసినది. ప్రభుత్వంపై పూర్తిగా ఆయుర్వేద సంస్థలు ఆధారపడరాదని వారికి పరిపక్వత తోడ్పడగలదని వీరుసూచించారు

.....

చేనేత వారోత్సవాల సందర్భంగా వినోద కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్ర 10

హైదరాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘ యాజమాన్యంలో చేనేత సప్తాహం జరుగుతున్న సందర్భంలో రేపు రాత్రి 7 గంటలకు రాంకోటలోని సరోజినీదేవి హాలులో కుమారి అఖిలేశ్వరి "కూచిపూడి నాట్యం", శ్రీమతి వరలక్ష్మి, రామకృష్ణశర్మ, సుశీల, శకుంతల జానపదగీతాలు మున్నగునవి ఏర్పాటు చేయబడుతున్నవి- శ్రీమతి ప్రేమలతా గుప్త ప్రధాన అతిథిగా ఉంటారు.

కిరసనాయిలు పరిస్థితి అభివృద్ధి

ప్రభుత్వంగైకొన్న చర్యల ఫలితంగా ధర అంతగా ఎక్కువగా లేదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

కేంద్ర సూచనె, గనుల మంత్రి శ్రీ కె డి మాలవ్యా నేడు లోక సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ కేంద్రప్రభుత్వం గైకొన్న వివిధచర్యల ఫలితంగా కిరసనాయిలు సరఫరా పరిస్థితి బాగుపడే అవకాశం కన్పిస్తున్నదన్నారు

ఈ చర్యల్ని గైకొన్న తరువాత కిరసనాయిలు ధర అంత ఎక్కువగా లేదు కిరసనాయిలు అమ్మకంపై నియమాలన్నిటినీ రద్దు చేయాలని సూచనె కంపెనీలను కోరడం, కిరసనాయిలు దిగుమతికి అదనపు విదేశీ మారకాన్ని కేటాయించడం ప్రభుత్వము గైకొన్నచర్యలలో ముఖ్యమైనవి. దేశంలో యిప్పటికేగల నిల్వల నుండి దేశ అవసరాల్ని తీర్చడానికి కూడ ప్రయత్నాలు జరుగుతున్నవి-

.....

కేరళ హైకోర్టుకు ఇద్దరు క్రొత్త జడ్జీలు

ఎర్నాకులం, ఫిబ్ర 10

భారతదేశంలో తొలి మహిళా జడ్జి శ్రీమతి ఆనందవల్లి మరియు వేలుపిళ్ళై నిన్న కేరళహైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె శంకరన్ ఈ ప్రమాణ స్వీకారమును చేయించారు- వీరు ఇద్దరు ఒకసంవత్సరం కొరకై కేరళ హైకోర్టు అదనపు జడ్జీలుగా నియమింపబడినారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రథమ మహాసభలు

విజయవాడ, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రథమ మహాసభలు ఫిబ్రవరి నెలలో కాకుండా, మార్చి మొదటి వారములో విజయవాడలో జరుపబడుతవి. సభలను భారత జాతీయ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ యు. యన్. ధేబరు ప్రారంభిస్తారు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి శ్రీయుతులు సాదిక్ అలీ హుమాయూన్ కబీరు, గోపాల రెడ్డి, యన్. కె పాటిల్, మొరార్జీ దేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి రంగారెడ్డి. తదితర ప్రముఖ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు విచ్చేస్తారు

మహాసభలు జరిగే తేదీలలో సాంస్కృతిక, వైజ్ఞానిక ప్రదర్శనలూ, క్రీడా పోటీలు వుంటవి ఈ ఆటలలో ప్రాల్గొనదలచినవారు, వారి వారి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల ద్వారా ఎంట్రీ అను ఫిబ్రవరి 25 వ తేదీలోగా "సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రథమ మహాసభల ఆహ్వాన సంఘము, గాంధీనగర్, విజయవాడ 2, అనే అడ్రస్‌కు పంపవలెను.

.....

ఐ. ఎన్. టి. యు. సి అధ్యక్ష కార్యదర్శులు

తిరిగి శ్రీ రామానుజం, వాసవాదాల ఎన్నిక

దిబ్రుగర్, ఫిబ్ర 10

ఐ ఎన్. టి. యు సి. జనరల్ కౌన్సిల్ బహిరంగసమావేశాలఅనంతరం సమావేశమై 1959 సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ జి. రామానుజము అధ్యక్షుడుగా శ్రీ ఎస్. ఆర్. వాసవాడ కార్యదర్శిగా తిరిగిఎన్నుకోబడినారు

ఉపాధ్యక్షులుగా మైథిల్ జాన్, శ్రీమతి మైత్రేయిబోస్ కాశీనాథ్ పాండే, రామసింగ్‌భాయి వర్మ అర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీ ఎం ఎం. మెహతా, బి కె. వాయిర్‌లు, కోశాధికారిగా శ్రీ పి. కె సావంత్ ఎన్నుకోబడినారు

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, ఫిబ్రవరి 10

బంగారం	116-4-0
ఆర్నోక్ పీపులు	115-12-0
సవరసు	75-0-0
వెండి 100తు	195-0-0
చిల్లర తు॥	1-15-0

గ్రామవార్తలు

వలిపేరులో శ్రీ ఆలపాటికి సన్మానం

[స్వ వి]

వలిపేరు, ఫిబ్ర 10

వలిపేరులో శ్రీ స్వయంభువేశ్వర స్వామివారి దేవస్థానమువారిచే ఎ-పి-సి-సి- ఉపాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య [ఎం-ఎల్-ఎ]కు గత వారంలో సన్మానం జరుపబడింది

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ రావిపాటి అంజనేయులు అధ్యక్షత వహించారు శ్రీ ఆలపాటి మాట్లాడుచూ సత్యమే దేవుడని, దయయే దేవుడని, భక్తియే మానవజీవితాదర్శం కావలెననీ ఉద్బోధించారు స్వాగతప్రసంగమునకు సమాధానమిస్తూ ఆయన సేవచేయడమే తన పరమావధి అనీ, బాపూజీ ప్రవచనమే యిదనీ అన్నారు

చిన్న మొత్తాల పొదుపు పుర్యమ అవశ్యకతను గురించి ఆయన వివరించారు ప్రతిపౌరుడు తనదీ దేశం అనే భావంకలిగి, దేశసౌభాగ్యానికి తోడ్పడవలసినదనీ ప్రజాస్వామ్య సుస్థిరతకు కంకణం ధరించి సముత్సాహముతో అభ్యుదయ కార్యక్రమములను నిర్వహించి, గ్రామాలను తీర్చిదిద్దుకొనవలసిందనీ శ్రీ ఆలపాటి కోరారు.

శ్రీ కె.బి ఎస్ వారాయణ కూడా మాట్లాడారు తదుపరి వాటికలు, పాటకచేరీ మున్నగు వివిధ వినోద ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి.

నాటక ప్రదర్శనం

మీర్‌ఖాన్ పేట్, ఫిబ్ర 10

శ్రీ సరస్వతీ భక్తనాట్య మండలి చతుర్థ వార్షికోత్సవ సందర్భమున పాఠశాల భవననిర్మాణ సహాయార్థమై డా॥ లక్ష్మీనర్సయ్య [యం- యల్. ఏ-] అధ్యక్షతన శ్రీ వెంకట్‌రామారెడ్డి అధ్యర్యమున ఇబ్రాహింపట్నం తాలూకాలోచేరిన రాచలూరు గ్రామమందు "శ్రీరామాంజనేయ యుద్ధం" అనునాటకము ప్రదర్శింప బడెను

...---

పెద్దపులి, ఎలుగుబంట్ల బెడద

మహబూబాబాద్, ఫిబ్ర 10

మహబూబాబాద్ తాలూకాలోని ముడుచర్ల గ్రామ అడవులలో పెద్ద పులి తిరుగుతూ గడచిన వారంలో పుప్పల చౌడయ్య అను గొల్లపిల్ల వానిని పశువుల మేపుతుండగా తినివేసినది మరి ఇరువురిని కూడ చంపివేసినట్లు తెలియవచ్చినది.

అడవులలో పులి సంచారము చేయుచున్నందున పల్లె ప్రాంతాల ప్రజలు తమ తమ చేనులకుప్పలు నూర్పకనే విడిచిపెట్టి పల్లెలలోనే గడుపుచున్నారు- ఎలుగుబంట్లుకూడా పట్టపగలే తిరుగుచు, ప్రజలను భయభ్రాంతులు కావిస్తున్నవి కావున ప్రభుత్వంవారు వెంటనే తగుచర్యలు తీసుకోవలయునని కోరబడుచున్నది.

గూడూరు ముత్తయ్య తోట లోగల ఇంటిలో యీ మధ్య దొంగలుపడి, ధాన్యం, వగైరా ఇత్తడి సామానులు దొంగిలించి కొన్ని ఇత్తడి వస్తువులు వేరొకచోట పారవేసి దాదాపు 70 రూపాయిల ఆస్తి కొనిపోయారు

.....

కేరళ ఆహారఅవసరాలు

కేంద్రం ఎక్కువగా ధాన్యాన్ని సరఫరాచేయబోదని కె. సి జార్జి

మద్రాసు, ఫిబ్ర 10

కేరళకు ఆహార ధాన్యాల సంపాదించడానికై ఢిల్లీ వెళ్ళి కాము చేసిన ప్రయత్నం ఫలప్రదం కాలేదని కేరళ ఆహార మంత్రి కె సి జార్జి ఇక్కడ తెలిపారు

రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశంలో పాల్గొన్నమీదట ఇక్కడికి తిరిగి వచ్చిన జార్జి కేరళ ఆహార పరిస్థితిని గూర్చి కాము కేంద్ర ఆహార మంత్రితో చర్చించామని అన్నారు ఆంధ్రలో కేంద్ర ప్రభుత్వం సేకరించే నాల్గులక్షల టన్నుల బియ్యంలో మూడు లక్షల టన్నులు కేరళకు కేంద్రం అలాట్ చేయడం సాధ్యంకాదని శ్రీ జైన్ తెలిపినటులు వీరు వెల్లడి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆహార విషయకంగా మిగులు రాష్ట్రం కావున కేరళ తనకు వలసిన ధాన్యాన్